VISALAANDHRA Phone 6378 ఉదయం * Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 118] విజయవాడ 7—8—1967 సోమవారం [4 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

గయలో రు. 5 లక్షల ఖరీదుగల ఆహార ధాన్యాల పట్టివేత

గయ, ఆగస్టు 6

గయ పట్టణంలోని ఆహారధాన్యాలను దొంగగా అమ్మకం చేసే పురానీ హవేలీలో ఆహార ఏజంట్ల నిన్న ఏకకాలంలో దాడులు జరిపి 7 వేల మణుగులకుపైగా ఆహార ధాన్యాల దొంగనిల్వలను పట్టుకున్నారు

ఈ ధాన్యం ఖరీదు రు 5 లక్షలకు పైగా వుంటుంది.

సాగుచేయని ప్రైవేటుభూముల స్వాధీనానికి బెంగాల్ నిర్ణయం

ఎప్పటి కప్పుడు వ్యవసాయ తరుణాల్లో పేదరైతులకు కౌలుకివ్వడానికి సన్నాహాలు

ఇందుకు ముసాయిదా బిల్లును సంసిద్ధ పరుస్తున్నట్లు రెవెన్యూమంత్రి వెల్లడి

కలకత్తా, ఆగస్టు 6

సాగుకులాయకైన ప్రైవేటు భూములను సాగుచేయకుండా ఉంచిన పక్షంలో ఆ భూమిని స్వాధీనం చేసుకోడానికి, వ్యవసాయ తరుణాలలో రైతులకు కౌలుకుయివ్వడానికి రాష్ట్రప్రభుత్వం సంకల్పించిందని పశ్చిమ బెంగాల్ రెవెన్యూ మంత్రి శ్రీ హరే కృష్ణ కోనార్ నిన్న చెప్పారు

భూముల యజమానులకు కొంత నష్టపరిహారం ఇవ్వబడుతుందని చెప్పారు

ఇందుకొరకు రూపొందించిన 'భూమి వినియోగంబిల్లు' ముసాయిదాను వచ్చే వారం రాష్ట్ర మంత్రివర్గం పరిశీలించగలదని భావిస్తున్నానని శ్రీ కోనార్ పత్రికల వారితో చెప్పారు.

చేపల పెంపకం కొరకు వినియోగిస్తున్న వ్యవసాయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చని లోగడ కాంగ్రెసు ప్రభుత్వం ఒక చట్టాన్ని చేసింది. అయితే ఈ చట్టాన్ని ఎన్నడూ అమలు పరచలేదు. ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం ఐక్య సంఘటన ప్రభుత్వం ఇటీవల బసిర్హాట్ 24 పరగణాల జిల్లా)లో 700 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని, దానిని వ్యవసాయానికిగాను రైతులకు ఇచ్చివేసిందని శ్రీ కోనార్ చెప్పారు.

పరిశీలన జరిపి అవసరమైన మార్పులు జరపాలని కూడా నిశ్చయించారు.

పరీక్షలలో పాఠ్యాంశాలను బెంగాలీలోగాని, ఇంగ్లీషులోగాని వ్రాయటానికి సౌకర్యం చేయబడుతుందని పరిషత్ పేర్కొన్నారు.

ప్రప్రథమ ఆటంబాంబు దాడికి బలైనవారి స్మృత్యర్థం

హిరోషిమాలో మౌనం

హిరోషిమా, ఆగస్టు 6

22 సంవత్సరాల క్రితం ప్రప్రథమంగా అమెరికన్ ఆటంబాంబు దాడికి గురయి అసువులుబాసిన వారిస్మృత్యర్థం హిరోషిమానగర ప్రజలు (జపాన్) ఈరోజు కొలది నిముషాల పాటు మౌనం పాటించారు.

స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 1 గంటల 15 నిముషాలకు 1945 లో అమెరికన్ ఆటంబాబు ప్రయోగించబడిన సమయానికి నగరంలో ఎక్కడి ట్రాఫిక్ అక్కడ ఆగిపోయింది.

నగర మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యాన హిరోషిమా నడిబొడ్డునవున్న శాంతిపార్కులో జరిగిన స్మారక సభకు అనేకమంది విదేశీయులతోసహా 20 వేల మంది ప్రజలు హాజరయ్యారు.

ఆటంబాంబు అగ్నిజ్వాలలకు బలైన వారికిగాను ప్రతినిధులుగా ఒకయువతీ యువకులు శాంతిగంటలు మ్రోగించారు.

ఆటంబాంబు దాడివల్ల మృతి చెందినవారి సమాధిపై నగర మేయర్ పుష్పగుచ్ఛంవుంచి శ్రద్ధాంజలి ఘటించారు

ఆటంబాంబు ప్రయోగంవల్ల వెంటనే చనిపోయినవారు గాక, ఆ తర్వాత అణుధార్మిక ధూళి ప్రభావంవల్ల ఎటువంటి రోగాలకు గురయి మృతిచెందిన వారు గాక నేటికి హిరోషిమాలో 62,423 మంది లెక్కకు తేలారు. గత ఏడాదిలో అణుధార్మిక ధూళి ప్రభావానికి గురయి మృతిచెందినవారి సంఖ్య 43.

ప్రథమ అణుబాంబు ధాటికి 2 లక్షల మంది చనిపోయారని హిరోషిమా నగర మేయర్ చెప్పారు.

యుద్ధాన్ని, అణ్వాయుధాలనూ నిషేధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్ లో మాతృభాషలోనే ప్రశ్నాపత్రాలు

కలకత్తా, ఆగస్టు 5

పశ్చిమ బెంగాల్ లోని అను విశ్వవిద్యాలయాల వైస్‌చాన్సలర్లు, రాష్ట్ర సెకండరీ విద్యా సంఘం అధ్యక్షుడు ఇక్కడ నేడు సమావేశమై 1968 నుండి రాష్ట్రంలోని అన్ని విద్యా స్థాయీల ప్రశ్నా పత్రాలను బెంగాలీ భాషలోనే తయారుచెయ్యాలని సిఫార్సు చెయ్యటానికి నిర్ణయించారు.

రాష్ట్ర విద్యామంత్రి శ్రీ జ్యోతిభట్టాచార్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

బెంగాలీ భాషను అర్థంచేసుకోలేనివారికి తర్జుమా పత్రాలు ఇవ్వటానికికూడా నిర్ణయించారని ఒక ప్రభుత్వ ప్రతినిధి పత్రికల వారికి తెలియజేశారు.

విద్యాస్థాయి గల బెంగాల్ గ్రంథాల పట్టికను పరిశీలించి బోర్డులవారి సౌకర్యార్థంవిశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్లు తయారుచెయ్యాలని

మధ్యప్రదేశ్ అసెంబ్లీలో కాంగ్రెస్ బలం మరింత తగ్గనున్నట్లు ముఖ్యమంత్రి

రాయపూర్, ఆగస్టు 6

మధ్యప్రదేశ్ శాసనసభలోని మరికొంత మంది కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకొని, ఇతర పార్టీలలో చేరనున్నారని, ఈ విధంగా కాంగ్రెస్ నుండి వెలుపలికివచ్చినవారి సంఖ్య 80 వరకు చేరగలదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణసింగ్ నేడిక్కడ చెప్పారు.

కాంగ్రెసను వీడి వచ్చేవారిని 'ప్రజాస్వామ్య పరిరక్షకులుగా' ఆయన అభివర్ణించారు.

అవనవు శిస్తుకు వ్యతిరేకంగా నిరసన వారం

స్వతంత్రపార్టీ నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 6

ఆంధ్ర ప్రభుత్వం తెస్తున్న అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా ఆగస్టు 16 నుండి 23 వరకు నిరసన వారం జరపవలసిందిగా స్వతంత్రపార్టీ రాష్ట్ర కార్యవర్గం పార్టీ శాఖలకు ఆదేశం యిచ్చింది.

కార్యవర్గం నిన్న ఆమోదించిన తీర్మానాన్ని ఈరోజు పత్రికలకు విడుదల చేశారు. రైతు ఆదాయం చెల్లింపగల స్థోమతను దృష్టిలో పెట్టుకోకుండా వేస్తున్న పన్ను ఇదని కార్యవర్గం అన్నది.

జనరల్ ఎన్నికల అనంతరం భూమిశిస్తును రద్దు చేసే విషయం ఆలోచించగలమని వాగ్దానం చేసిన ముఖ్యమంత్రి ఈ పనికి పూనుకోవటం విచారకరమని కార్యవర్గం పేర్కొన్నది.

మైసూరు, రాజస్థాన్ ప్రభుత్వాలు భూమిశిస్తును రద్దుచేయటానికి ప్రయత్నిస్తూవుంటే ఆంధ్ర ప్రభుత్వం ఇటువంటి చట్టం చేయుట "నమ్మకద్రోహం" అని విమర్శించింది

రాయపూర్, ఆగస్టు 5

మహానది వరద తగ్గిన తరువాత ఒక గ్రామంవద్ద బురదలో కూరుకుని ఉన్న ఒక శవాన్ని పోలీసులు కనుగొన్నారు.

అనుబంధ కళాశాలల అధ్యాపకుల కొత్త స్కేళ్ళు

అమలు జరిపే విషయంలో అనుచిత నిబంధనలు

విజయవాడలో జరిగిన సదస్సు నిరసన

విజయవాడ, ఆగస్టు 6

అనుబంధ కళాశాలల అధ్యాపకులకు 4 వ ప్రణాళికలో వేతనాల స్కేళ్ళను అమలుపర్చే విషయంలో, కొన్ని కొత్త నిబంధనలను అదనంగా ప్రవేశ పెట్టాలని విశ్వవిద్యాలయ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయంపట్ల తీవ్ర అసమ్మతిని వ్యక్తంచేస్తూ ఈ రోజు యిక్కడ జరిగిన అనుబంధ కళాశాలల అధ్యాపక ప్రతినిధుల సదస్సు తీర్మానించింది.

అధికధరలవల్ల, నిజవేతనాలు కోల్పోయి అధ్యాపకులకు యిబ్బంది వేరే నిబంధనలను వర్తింపచేసి, కొత్తస్కేళ్ళు దక్కకుండా చేయటం పాడికాదని సదస్సు ఏకగ్రీవంగా చేసింది.

రాష్ట్ర యూనియన్ కార్యవర్గ సభ్యులు, వివిధ ప్రాంతీయ ప్రతినిధులు మొత్తం 95 మంది జె. బి. యన్ కళాశాలలో జరిగిన సదస్సులో పాల్గొన్నారు.

శ్రీ యమ్ వి. సూర్యనారాయణ సదస్సుకు అధ్యక్షత వహించారు.

నాల్గవ ప్రణాళిక వేతనాల స్కేళ్ళను అమలుపర్చే విషయంలో అధ్యాపకుల అర్హతల విషయంలో కొత్తగా వున్న అదనపు నిబంధనలను పాటించ బోతున్నట్లు విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఎవిన సందేశం దృష్ట్యా సదస్సు ఏర్పాటు చేయబడిందని యూనియన్ ప్రధాన కార్యదర్శి సమావేశం ప్రారంభంలో చెప్పారు.

విశ్వవిద్యాలయ వైస్ - చాన్సలర్‌కు, ఉన్నత విద్యాశాఖ డైరెక్టరకు మిగతా శాఖలకు యూనియన్ తరఫున ఈ సమస్యపై అందజేయ దలచిన మెమోరాండం ముసాయిదాను కార్యదర్శి సదస్సు ముందుంచారు.

ఈ సందర్భంలో కార్యదర్శి యిలా అన్నారు.

నాల్గవ ప్రణాళిక వేతనాల స్కేళ్ళవల్ల అధ్యాపకులకు లభించే వేతనాల పెరుగుదల, అధికధరలు, జీవనవ్యయం పెరుగుదల వల్ల కోల్పోయిన నిజ వేతనాలను పూడ్చటానికి సరిపోయింది.

ఈ దృష్టితో చూస్తే నాల్గవ ప్రణాళిక వేతనాల స్కేళ్ళ వలన అధ్యాపకులకు లభించే కొత్త లాభం ఏమీవుండదు. అందువల్ల 2 వ ప్రణాళిక స్కేళ్ళను అర్హులయిన వారందరికీ 4 వ ప్రణాళిక స్కేళ్ళు అమలు పర్చకుండా, వాటికి వేరే కొత్తఅర్హతలుండాలని చెప్పటం అన్యాయం.

1967 ఆగస్టు నుండి సర్వీసులో వున్న వారందరికీ 4 వ ప్రణాళిక స్కేళ్ళను వర్తింప చేయటం న్యాయం అవసరమయితే ఆ తర్వాత చేరేవారికి కొత్త నిబంధనలను వర్తింప చేయవచ్చు.

చర్చల అనంతరం మెమోరాండాన్ని స్వల్ప సవరణలతో సదస్సు ఆమోదించింది.

ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియనులకూ 4 వ ప్రణాళిక స్కేళ్ళను వర్తింప చేయవలసిందిగా వైస్‌చాన్సలర్‌ను కోరుతూ సదస్సు ప్రత్యేకంగా తీర్మానించింది.

ఈ సమస్యపై తగు కృషిచేయుటానికి సదస్సు 12 గురితో కార్యాచరణ కమిటీని నియమించింది వైస్‌చాన్సలర్ వద్దకు పంపే రాయబార వర్గాన్ని సదస్సు నియమించింది.

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల కార్యవర్గ సమావేశానికి హాజరయి, అనుబంధ కళాశాలల అధ్యాపకులకు ఎదురయిన సమస్యను పరిశీలించవలసిందిగా సదస్సు ప్రధాన కార్యదర్శికి కోరింది.

రక్షణరంగ ఎలక్ట్రానిక్స్‌పై సదస్సు

హైద్రాబాద్‌లో నేడే ప్రారంభం

హైద్రాబాద్, ఆగస్టు 6

రక్షణ రంగానికి సంబంధించిన ఎలక్ట్రానిక్స్‌పై రేపుయిక్కడ ప్రారంభం అయ్యే సదస్సుకు దేశ వ్యాపితంగావున్న యూనివర్శిటీలనుండి, పరిశోధనా సంస్థలనుండి ప్రముఖ శాస్త్రవేత్తలు, సాంకేతికులు హాజరవుతున్నారు ఈ సదస్సు మూడు రోజులపాటు జరుగుతుంది

రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన యీ సదస్సు జరుగుతున్నది.

యూనివర్శిటీలను అప్పచెప్పిన కార్యక్రమాలను సమీక్షించి, ద్విగుణీకృతం చేయాలన్న ఉద్దేశంతో యీ సదస్సును యేర్పాటు చేస్తున్నామని పరిశోధనా ప్రయోగశాల డైరెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమం అతి కొంత డబ్బు (గ్రాంటు) రూపంలో యిస్తున్నారు. రక్షణ శాఖకేగాక శాఖీయ అభివృద్ధికిగాను యీ ఎరకాలు శక్తివంతంగా సహాయం చేయటానికి వీలుగా యీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

రక్షణమంత్రి శాఖకు సంబంధించిన డా॥ యస్. భగవంతం యీ సదస్సుకు ప్రారంభిస్తారు.

అల్జీర్స్‌లో బడుగు దేశాల సమావేశం

అక్టోబరు 2 వ వారంలో

న్యూఢిల్లీ, ఆగస్టు 6

వచ్చే ఫిబ్రవరి, మార్చి మాసాల్లో ఢిల్లీలో జరిగే ఐ. రా. వ వాణిజ్య మహాసభలో అనుసరించవలసిన వ్యూహాన్ని గురించి సమాలోచనలు జరపటానికి బడుగు దేశాల మంత్రుల స్థాయి సమావేశం అక్టోబరు 2 వ వారంలో అల్జీర్స్‌లో జరుగుతుంది.

రెండవ ఐ. రా. వ. వాణిజ్య మహాసభకు బడుగుదేశాలు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తున్నాయి తమ ఎగుమతుల అభివృద్ధికి, అభివృద్ధియైన దేశాల నుండి ఆర్థిక సహాయ సేకరణకుగల అవకాశాల అభివృద్ధికి ఈ సభలో బడుగు దేశాలు ప్రత్యేక కృషి చేస్తాయి.

అల్జీర్స్ సమావేశం వివరాలను బడుగు దేశాల సమన్వయ కమిటీ రూపొందించుతున్నది.

శ్రీ సి. యస్. ఝా పారిస్ పయనం

న్యూఢిల్లీ, ఆగస్టు 6

విదేశాంగ కార్యదర్శి పదవీ బాధ్యతల నుండి వైదొలగిన శ్రీ సి. యస్. ఝా పారిస్‌లో భారత రాయబారి పదవిని స్వీకరించటానికి ఈరోజు ఢిల్లీనుండి బయల్దేరి వెళ్ళారు.

పాలం విమానాశ్రయంలో ఆయనకు పలువురు విదేశాంగశాఖ అధికారులు వీడ్కోలు యిచ్చారు.

పారిస్‌లోని శ్రీ రాజేశ్వర దయాళ్ విదేశాంగ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరిస్తారు.

అత్యంత ఆచరణయోగ్యమైన కేరళ పారిశ్రామిక విధానం

ఐక్య సంఘటనలోని మూడు పార్టీల స్పష్టీకరణ

ఆహారసమస్యపై ఐక్యసంఘటన ఏకాభిప్రాయానికి వచ్చి ఆందోళన జరపటం అవసరమని శ్రీ అచ్యుతమీనన్

కాలికట్, ఆగస్టు 6

కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని దృఢంగా బలపరుస్తూ ఐక్య సంఘటనలోని కమ్యూనిస్టు ముస్లిం లీగ్, యస్ యస్ పి నాయకులు వేర్వేరు ఇంటర్వ్యూలలో స్పష్టమైన ప్రకటనలు చేశారు

అత్యంత ఆచరణీయమైన విధానం యిదని వారు చెప్పారు. కేరళరాష్ట్ర సత్వర పారిశ్రామికీకరణకు, కార్మికుల పరిస్థితులను మెరుగుపర్చడానికి యీ విధానం తోడ్పడగలదనిమూడుపార్టీలవారుకు అభిప్రాయపడ్డారు

కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సి. అచ్యుత మీనన్, యస్. యస్. పి కార్యదర్శి [illegible], ముస్లింలీగ్ మంత్రి శ్రీ అహ్మద్ కోరక్కుల్ ఈ ప్రకటన చేసిన వారిలో వున్నారు.

[illegible] ప్రభుత్వం ప్రారంభించిన [illegible] ప్రారంభం [illegible] మొత్తం రు 2 కోట్ల పెట్టుబడితో, [illegible] 400 పరిశ్రమలు రాష్ట్రంలో తలెత్తబోతున్నాయి" అని అచ్యుతమీనన్ అన్నారు.

[illegible]

కేరళ పారిశ్రామిక [illegible] "అది కార్మిక వ్యతిరేక విధానమని" వర్ణించారు. [illegible]

[illegible]

దృఢంగా అభిప్రాయపడుతున్నాం." అని మీనన్ తెలిపారు.

ముస్లింలీగ్ మంత్రి శ్రీ అహ్మద్ కోరక్కుల్ యిలా అన్నారు.

"పారిశ్రామిక విధాన ప్రకటనను ఐక్య

(మిగతా 3 వ పేజీలో)

హిందీ సలహా సంఘంలో హిందేతర ముఖ్యులకి ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 6

కేంద్ర మంత్రులు, పరిపాలన నిబంధనలను హిందీలోనికి తర్జుమా చేయటానికి, న్యాయ శాస్త్ర పరిభాషను తయారుచేయటానికి వీలుగా, కేంద్రానికి సలహా యిచ్చేందుకు 10 మంది సభ్యులుగల ఒక సలహా సంఘాన్ని ఏర్పాటు చేశారు.

[illegible]

[illegible]

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైద్రాబాద్, ఆగస్టు 6

వరదలకు మొక్కజొన్న దెబ్బతినకుండా పరిశీల అక్కడ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర మంత్రివర్గం ఉత్తర్వులు జారీచేసింది. మంత్రివర్గ సమావేశం నేడిక్కడ జరిగింది.

ఇంకముందు వర్షం కురిస్తే, చెరువులు గండ్లు పడిపోకుండా తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కలెక్టర్లకు ఉత్తర్వులు చేశారని అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ధాన్యసేకరణను అధికంగా జరపించాలని చర్చించినట్లు తెలుస్తున్నది. నిల్వలు వినుపల చేయుటానికి రైతులకు ప్రోత్సాహం యివ్వాలన్న విషయం కూడా చర్చించినట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, ఆగస్టు 6

1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమం 25వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక స్టాంపులను విడుదల చేయనున్నారు.

మహాత్మాగాంధీ జన్మదినం అయినవచ్చే అక్టోబరు 2 న వీటిని విడుదల చేస్తారు.

విజయవాడలో నాసిరకం బియ్యం సరఫరా:

అఖిలపక్ష అధిక ధరల నిరోధక సమితి నిరసన

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఆగస్టు 6

విజయవాడ పట్టణ ప్రజానీకానికి మంచి రకం బియ్యం సరఫరా చేయిస్తామని సబ్‌కలెక్టరు చేసిన వాగ్దానానికి భిన్నంగా ఇంతకుముందు కన్నా నాసిరకం బియ్యం సరఫరా అవుతున్నందుకు అఖిలపక్ష అధిక ధరల నిరోధక సమితి నేడుతన తీవ్ర నిరసనను వ్యక్తం చేసింది

విజయవాడ పట్టణ అఖిలపక్ష అధిక ధరల నిరోధకసమితి సమావేశం [illegible] సమితి అధ్యక్షుడు శ్రీ [illegible] అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం పై నిరసనను వ్యక్తం చేసింది

గత నెల 21 వ తేదీన అఖిల పక్ష నిరోధక సమితి ప్రతినిధివర్గం సబ్ కలెక్టరును కలుసుకోగా, మంచి రకం బియ్యం సరఫరా అయ్యేటట్లు చూస్తానని వాగ్దానం చేశారని, దాని ఆ వాగ్దానానికి భిన్నంగా [illegible] నాసిరకం బియ్యం [illegible] ఈ సమావేశం [illegible] తీర్మానంలో తెలిపారు.

[illegible]

(మిగతా 3వ పేజీలో)

ప్రశాంతంగా మద్రాసు

[illegible], ఆగస్టు 6

[illegible] ప్రశాంతంగా [illegible]

[illegible]

[illegible]

ఉత్పత్తి వ్యయం పెంచి నాణ్యత తగ్గిస్తున్న ప్రైవేట్‌రంగ యజమానులు

ఈ ధోరణి ఎన్నాళ్లో సాగదని కేంద్ర పరిశ్రమల మంత్రి హెచ్చరిక

హైదరాబాద్, ఆగస్టు 6

తాము తయారుచేసే వస్తువుల నాణ్యత పెంచకపోతే ప్రభుత్వమే ఆ పని చేయవలసి వుంటుందని ప్రయివేటురంగ ఉత్పత్తిదారులకు కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడిక్కడ హెచ్చరించారు

అఖిల భారత ఉత్పత్తిదారుల [illegible]

[illegible]

[illegible] ఉత్పత్తి వ్యయం పెరుగుతున్నదని, నాణ్యత

కర్నూలు లేడీడాక్టర్ అరెస్టుకు నిరసనగా రాష్ట్రంలోని 3 వేల డాక్టర్ల సమ్మె

హైదరాబాద్, ఆగస్టు 6

ఒక లేడీ డాక్టర్‌పట్ల కర్నూలు పోలీసుల అమానుష ప్రవర్తనకు అసమ్మతిగా రాష్ట్రంలోని 3 వేలమంది సివిల్ అసిస్టెంటు సర్జన్లు మంగళవారం సమ్మె చేయబోతున్నారు.

లేడీ డాక్టరును అరెస్టు చేయటం పట్ల తన అసమ్మతిని తెలియజేస్తూ ఆంధ్ర సివిల్ అసిస్టెంటు సర్జన్ల అసోసియేషన్ నేడొక ప్రకటన చేసింది.

ఆధారాలులేని, కల్పిత ఆరోపణలక్రింద అరెస్టు జరిపిన పోలీసు అధికార్ల పెత్తందారీ నిరంకుశ ధోరణిపై వైద్యవృత్తికి అవమానకరమని అసోసియేషన్ అంచింది ది

నేరస్థులయిన పోలీస్ అధికార్లను శిక్షించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది.

జూలై 31 వ తేదీన కర్నూల్ సివిల్ అసిస్టెంటు సర్జన్ అసోసియేషన్ జిల్లా కలెక్టరును కలుసుకొని లేడీడాక్టరు అరెస్టుపై దర్యాప్తు జరపవలసిందిగా కోరింది.

ఒక కేసు దర్యాప్తు సందర్భంగా తనను కలుసుకున్న సబ్‌యిన్‌స్పెక్టరును లేడీడాక్టర్ చెంపమీద కొట్టిందని పోలీసుల కథనం.

[illegible] అన్నారు.

[illegible] డిమాండ్ వున్న మూడు యూనిట్లలోనూ కాని ఉత్పత్తి పెరగలేదని అన్నారు. మూడు యూనిట్లు ఏర్పాటు చెయ్యాలని లేదా వాటికిసంబంధించిన వ్యవహారాలను ఎక్కువచేయాలన్న [illegible] కేంద్రం అంగీకరించలేదని అన్నారు. [illegible] పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యి [illegible] ఉత్పత్తి వ్యవహారంలోని అన్ని అంశాలను పరిశీలించడానికి ఒక కమిటీని యేర్పాటు చేయులేదు. ఈ కమిటీ సిఫార్సులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వాన్ని నిందించగలరా అని ప్రశ్నించారు.

[illegible] అధికార ప్రకటన ద్వారా తెలుస్తోంది. [illegible] కొంత మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

పాత్రికేయుల వేతన సంఘాల సిఫార్సుల ప్రకటనకై విజ్ఞప్తి

కార్మిక మంత్రికి శ్రీ మహాశి సుందరం లేఖ

మద్రాసు, ఆగస్టు 6

పాత్రికేయులు, యితర ఉద్యోగులకు సంబంధించి వేతన సంఘం చేసిన సిఫార్సులను అసెంబ్లీ సమావేశంలో త్వరలో [illegible] ప్రకటించేట్లు చూడవలసిందిగా కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ జె. జక్కార్ హుసేన్ అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమహాశి సుందరం నేడు కోరారు. శ్రీ హుసేన్ నేడి కలుసుకొని ఈ విజ్ఞప్తిచేశారు. రెండు వేతన సంఘాల చేసిన సిఫార్సులు వరితంగా అమలు జరిగేటట్లు చూడాలని వాటిని సవరించి వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఈ సిఫార్సులను ప్రకటించిన తర్వాత, వాటిని న్యాయంగా అమలు జరపటానికి కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో త్రైపాక్షిక కమిటీలను యేర్పాటు చేయాలని శ్రీ సుందరం కోరారు.

[illegible] శ్రీ హుసేన్ [illegible] శ్రీ సుందరం అన్నారు.

విశాలాంధ్ర

పారిశ్రామిక రంగంలో ప్రభుత్వ తిరోగమనం

యంత్ర నిర్మాణ, కీలక పరిశ్రమలే దేశ ఆర్థిక సౌష్ఠవానికి వెన్నెముక - దేశ స్వయం పోషకత్వానికి సాధనాలు అని శ్రీమతి ఇందిరాగాంధి హైదరాబాద్‌లో హిందూస్థాన్ మెషీన్‌టూల్స్ కంపెనీలోని అయిదవ యూనిట్‌కు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు

శ్రీమతి ఇందిరాగాంధి చెప్పే మాటలైతే వినసొంపుగా ఉన్నాయి గాని, నేడు కేంద్ర ప్రభుత్వం అవలంబించుతున్న పారిశ్రామిక విధానం మాత్రం సరిగ్గా అందుకు విరుద్ధంగా ఉంది.

దేశంలోని భారీ ఇంజనీరింగ్ సంస్థలలో ఒకటిగా ప్రభుత్వ రంగంలో ఉన్న ఈ హిందూస్థాన్ మెషీన్‌టూల్స్ (హెచ్. ఎమ్. టి) కంపెనీయే ఇందుకు ప్రత్యక్ష తార్కాణం.

ఈ ప్రారంభోత్సవ సభలోనే హెచ్ ఎమ్ టి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. ఎమ్ పాటిల్ తమ సంస్థ నేడు ఎంతతీవ్ర దుస్థితిలో ఉందో చూపే కొన్ని విషయాలను తెలిపారు హెచ్ ఎమ్ టి. నెలకు సగటున 350 యంత్రాలను నిర్మించగల్గిన సామర్థ్యం కల్గి ఉండగా ఇటీవలి మాసాల్లో నెలకు 70 యంత్రాలకు కూడా ఆర్డర్లు రావడంలేదనీ గత సంవత్సరంతో పోల్చుకుంటే మూడింట ఒకవంతు మాత్రమే ఆర్డర్లు వస్తున్నాయనీ ఆయన అన్నారు

హైదరాబాద్‌లో హెచ్.ఎమ్.టి అయిదవ యూనిట్ స్థాపించే సమయానికే ఈ భారీ ఇంజనీరింగ్ పరిశ్రమలో ఉత్పత్తిశక్తి మూడింట రెండువంతులు నిరుపయోగంగా పడి ఉండే పరిస్థితి ఏర్పడితే ఇక ఆరు, ఏడు విభాగాలు మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో నెలకొల్పే పథకాలు ఎక్కడ అమలు జరుగుతాయి?

అందుచేత దేశం నలుమూలల హెచ్.ఎమ్.టి విస్తరణ పథకానికి స్వస్తి జరిగేమాట తథ్యం ఇటువంటి పరిస్థితి ఏర్పడటానికి కారణం ఏమిటి? ఇది శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పిన ప్రవచనానికి అనుగుణ్యంగా ఉందా? దేశం తగినంతగా పారిశ్రామిక వంతం అయినదా? యంత్రాలు అవసరం లేదా? లేదనే విషయం అందరికీ తెలుసును. దేశ పారిశ్రామికీకరణలో ఇంకా ఆవగింజలో అరవంతైనా కాలేదు

కాని అప్పుడే పారిశ్రామికీకరణకు కీలకమైన ఇంజనీరింగ్ పరిశ్రమలో మాంద్యం ఏర్పడింది. ఇంజనీరింగ్ సరకులకు యంత్రాలకు డిమాండుపడిపోతూంది ఇది ప్రభుత్వ రంగంలోనే కాదు ప్రైవేటు ఇంజనీరింగ్ పరిశ్రమలో పరిస్థితి కూడా అదే విధంగా ఉంది.

మోటారు రైల్వే రవాణా యంత్ర పరిశ్రమలు [illegible] యంత్రాలు, ఎలక్ట్రిసిటీ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మున్నగు వివిధ రకాల యంత్ర పరిశ్రమలన్నీ సరకులు [illegible] కాక, కొత్త ఆర్డర్లు లేక మూతపడేస్థితిలో ఉన్నాయి

అన్నిటికంటె ముఖ్యంగా దేశానికి ఉక్కు ఫ్యాక్టరీలను ఇతర కీలకయంత్రాగారాలను తయారుచేసి ఇవ్వగల రాంచీ భారీ యంత్రాల కేంద్రం ఫౌండ్రీ ఫోర్జి మున్నగునవి కూడా ఆర్డర్లు లేక ప్రారంభదశలోనే వాటి ఉత్పత్తిశక్తి నిరర్థకంగా ఉండిపోయే స్థితిలో ఉన్నాయి

శ్రీమతి ఇందిరాగాంధి తమ ప్రసంగంలో దేశం నేడు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు అంగీకరించుతూనే దీని నిజస్వరూపాన్ని, దీని కారణాలను మరుగు పరచి ప్రజలను, తప్పుదోవ పట్టించడానికి యత్నించారు

నేటి ఆర్థిక, పారిశ్రామికరంగాలలో మాంద్యానికి వరుసగా రెండేళ్ళు దేశంలో వచ్చిన క్షామ పరిస్థితులు. తత్ఫలితమైన వ్యవసాయోత్పత్తుల తరుగుదల కారణమనీ ముడి సరుకులు లేక మిల్లులుమూతపడుతున్నాయని ప్రధాని అంటున్నారు వ్యవసాయోత్పత్తులు, మందగించి రైతులకు ఆదాయం లేనప్పుడు వారు పారిశ్రామిక సరకులను కొనలేనప్పుడు అన్ని పారిశ్రామిక వస్తువులకు గిరాకీ తగ్గిపోవడం రవాణా తగ్గిపోవడం రైల్వేపరిశ్రమ విస్తరణ స్తంభించిపోవడం జరుగుతూందనీ అంటూ, వ్యవసాయరంగంలో ఉత్పత్తి తగ్గిపోవడమే పారిశ్రామిక రంగంలో మాంద్యానికి కారణంగా శ్రీమతి ఇందిరాగాంధి చెబుతున్నారు

కాని వాస్తవం ఇదికాదు. నేడు పారిశ్రామిక మాంద్యం ప్రధానంగా వినిమయ సరకుల పరిశ్రమలలో కాదు ప్రారంభమైంది భారీ, కీలక పరిశ్రమలలో ఏర్పడింది ఇందుకు ప్రభుత్వం నాల్గవ పంచవర్ష ప్రణాళికవ్యయాన్ని ముఖ్యంగా భారీ కీలక యంత్రాల నిర్మాణ వ్యయాన్ని పూర్తిగా తగించివేయడమే కారణం దీనినే ప్రధానమంత్రి మరుగుపరుస్తున్నారు.

ప్రపంచ బ్యాంకు పనుపున భారతదేశ ఆర్థిక పరిస్థితులను పరిశీలించి బెల్ కమిషన్ సమర్పించిన నివేదిక సిఫారసులను భారత ప్రభుత్వం అమెరికా వత్తిడికిలొంగి శిరసావహించింది నాల్గవ ప్రణాళికలో భారీ కీలక పరిశ్రమల రంగానికి గల ప్రాధాన్యతను పూర్తిగా తగ్గించి వేసింది రూపాయి విలువను తగించింది అందువలన ఎగుమతులు పెరుగలేదు కాని ప్రణాళిక వ్యయం పెరిగింది ప్రభుత్వ రంగంలో భారీ పరిశ్రమలపై పెట్టుబడిని కోతపెట్టింది

ప్రణాళిక వ్యయాన్ని కోతపెట్టడం వలన, ఇంతవరకు నాల్గవ ప్రణాళిక రూపురేఖలు తేలకపోవడం వలన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని రైల్వే వేగన్లు. మోటారు ట్రక్కులు. విద్యుత్ పరికరాలు, ఫౌండ్రీలు తదితర యంత్రాల తయారీ ఫ్యాక్టరీలలో వేసుకొన్న ఉత్పత్తి పథకాలన్నీ తలక్రిందులైనాయి

ఉదాహరణకు రాంచీభారీ ఇంజనీరింగ్ పారిశ్రామిక కేంద్రం 10 లక్షల టన్నుల ప్రమాణంగల ఉక్కు ఫ్యాక్టరీని ఏడాది కొక ఫ్యాక్టరీ చొప్పున తయారుచేయగలదు నాల్గవ ప్రణాళికవ్యయంతగ్గిపోవడంవలన అసలు దేశంలో వీలైనన్ని చోట్ల ఉక్కు ఫ్యాక్టరీలను పెట్టే కార్యక్రమం ఎగిరిపోయింది ఇందువలన రాంచీభారీ యంత్ర ఫ్యాక్టరీకి పుట్టిలోనే సంధికొట్టిన స్థితి ఏర్పడింది

రైల్వేబోర్డు, రైల్వేరవాణా సామగ్రికి సంబంధించిన అనేక ఆర్డర్లను ఉపసంహరించుకుంది ఫలితంగా రైల్వే వేగన్లు, రైల్వే పరికరాల తయారీ పరిశ్రమ దెబ్బతింది కాని అదే సమయంలో రైలు వేగన్ల కొరత వలన కొత్తగూడెంలో లక్షల టన్నుల బొగ్గు నిల్వపడిపోయిందని వార్తలు వస్తున్నాయి [illegible] ఆహారధాన్యాల రవాణాకు కూడా తగినన్ని వాగెనులు లేవన్న విషయం తెలిసిందే

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పదిశాతం కోత పేరుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను మూలపెడుతూంది ఫలితంగా ప్రాజెక్టులు, పరిశ్రమల నిర్మాణం ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి నిరుద్యోగం తాండవించుతూంది

స్వదేశీ విదేశీ గుత్తపెట్టుబడిదారుల ఒత్తిడికి ముఖ్యంగా అమెరికా వత్తిడికిలొంగి ప్రణాళికా లక్ష్యంకు, స్వతంత్ర ఆర్థికవిధానాల లక్ష్యాలకు పారిశ్రామికవిధాన [illegible] భారతప్రభుత్వం తిలోదకాలివ్వడం మనే నేడు నాల్గవ ప్రణాళికకు ఈ దుస్థితి పట్టించింది ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో తిరోగమనం ప్రారంభమైంది శ్రీమతి ఇందిరాగాంధి తన్నెంత మరుగు పరచడానికి ప్రయత్నించినా అది మరుగుపడటం కల్ల

"హేతువాదం అంతమైనచోటనే దూషణ ప్రారంభ మౌతుంది"

మార్క్సిస్టు నాయకుడు శ్రీ బసవపున్నయ్య ఎత్తుగడలు

మార్క్సిస్టు పార్టీకి సిద్ధాంత రాజకీయ రంగాల్లోనేగాక, నిర్మాణ రంగంలోకూడా పెద్ద సంకట స్థితి యేర్పడింది వారి పార్టీలోని వామపక్ష ఉగ్రవాద తరగతి తమ పార్టీ అధికార నాయకత్వంపై తిరుగుబాటు చేస్తున్నది. పరిశుద్ధమైన మార్క్సిస్టు-లెనినిస్టుపార్టీని నిర్మిస్తామని ఆర్భాటం చేసి కమ్యూనిస్టు ఉద్యమానికి చిచ్చుపెట్టిన మార్క్సిస్టుపార్టీ నాయకులపై ఈనాడు ఉగ్రవాదులు ఆనాడు వారుచేసిన విచ్ఛిన్నకర చర్యలన్నీ పునరావృతం చేస్తున్నారు

కాని మార్క్సిస్టుపార్టీ నాయకులు లోగడ తమ తప్పిదాలనుండిగాని, మారిన దేశ పరిస్థితులనుండి గానీ ఎలాంటి గుణపాఠం తీసుకున్నట్లు కన్పించదు

రివిజనిజంపై పోరాటం సాకుతో కమ్యూనిస్టుపార్టీని తెగనరకడం ద్వారానే యీ సంకటం నుంచి బయటపడగలమని ఆ పార్టీ నాయకత్వం భ్రమపడుతూ వుంది.

ఈ ధోరణిలోనే శ్రీ బసవపున్నయ్య యిటీవల వ్రాసిన ఒక వ్యాసాన్ని కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు యీ వ్యాసంలో సమీక్షించారు

శ్రీ చండ్ర రాజేశ్వరరావు

(భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి)

మార్క్సిస్టుపార్టీ వారు తాము సృష్టించుకున్న విష వలయంలో తామే చిక్కుకున్నారు నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్నచందంగా తయారైంది వారిస్థితి. పార్టీలోని ఒకవర్గం అధికార స్థానంలో వున్న నాయకత్వాన్ని రివిజనిస్టులైపోయారని, విప్లవోద్యమాన్ని ధ్వంసం చేస్తున్నారని, [illegible] ప్రభుత్వపు ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తూ వుంది. ఆ వర్గం వారు బెంగాల్‌లో తమ స్వంత పత్రికలు ప్రారంభించారు. నక్సల్‌బరీ ఉద్యమాన్ని సమర్థించేందుకు ఒక కమిటీ యేర్పాటు చేశారు. తమను అనుసరించే వారి సభ్యులతో వారు వేరే మీటింగులు జరుపుతున్నారు. పశ్చిమబెంగాల్ మార్క్సిస్టు కమిటీ కొందరిని పార్టీనుంచి బహిష్కరించింది. పార్టీ కార్యాలయాలనూ రాష్ట్రపార్టీ పత్రికనూ చేజిక్కించుకునేందుకు [illegible] కలకత్తాలో వీధుల్లోకి [illegible] వరకు వచ్చింది.

అధికార స్థానంలో వున్న పార్టీ నాయకత్వం వారిపై గట్టి చర్యలను ఉపక్రమించింది. పార్టీ అధికార పత్రిక పీపుల్స్ డెమాక్రసీ, మూడు సంచికల నుండి ఈ "తిరుగుబాటుదారుల"పై దూషణల [illegible] వినియోగించింది. వాళ్లని వామపక్ష దుస్సాహసికులనీ తిరుగుబాటుదారులనీ, ద్రోహులనీ, పలురకాల పేర్లుపెట్టి నిరసించింది. పార్టీని అణచివేసేందుకు వారు అభివృద్ధి నిరోధక శక్తులకు సాకులు సమకూర్చిపెడుతున్నారన్నది. పార్టీ పద్ధతులనూ క్రమశిక్షణనూ గాలికి వదిలేసి, పార్టీలోనే అంతర్గత పార్టీని సృష్టించుకున్నారన్నది. ఉగ్రవాద నాయకుల్లో కొందరు శత్రుపక్ష ఏజంట్ల పాత్రనూ అమెరికా గూఢచారి ఏజంట్ల పాత్రనూ నిర్వహిస్తున్నారని ఆరోపించింది.

అంతకంటె గూడా ఆసక్తి దాయకమైన విషయం మరొకటి వుంది. అదేమంటే, మార్క్సిస్టుపార్టీ నాయకుల్లోని కొందరికి, ఓంప్రథమంగా చైనా కమ్యూనిస్టు పార్టీని విమర్శించవలసిన పరిస్థితి యేర్పడింది. తమలో కొందరికి రివిజనిజమే ఆపాదించింది. నక్సల్‌బరీ సాయుధ విప్లవాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపించి ఆ సాయుధ విప్లవాన్ని మిగతా దేశమంతటికీ వ్యాపింప చేయవలసిందిగా పిలుపు యివ్వడం చైనా కమ్యూనిస్టుపార్టీ మన దేశ అంతరంగిక విషయాల్లో జోక్యం కలగజేసుకోవడమే అని వారు విమర్శించారు.

1964 ఆరంభంలో ఐక్య కమ్యూనిస్టుపార్టీ [illegible] జరిగిందికూడా సరిగ్గా యిదే. అయితే. అప్పటికి యిప్పటికీ వ్యత్యాసమల్లా రంగస్థలంమీద పాత్రధారుల మార్పే. విషయంలో కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలోనే యిలాంటిమార్పు రావడం కొంత ఆశ్చర్యమే అనిపిస్తుంది. ఇప్పుడు మార్క్సిస్టుపార్టీలో అధికార స్థానాల్లోవున్న నాయకులు ఆనాడు నేటి తమ పార్టీలోని ఉగ్రవాదుల పాత్రనే నిర్వహించారు. నాడువారు భారతకమ్యూనిస్టు పార్టీ ప్రస్తుత నాయకత్వాన్ని, రివిజనిస్టులనీ బూర్జువా భూస్వామ్య కాంగ్రెసు ప్రభుత్వం ఏజంట్లనీ నిందించారు. తమ స్వంత పత్రికలు పెట్టారు. పార్టీ పద్ధతుల్ని, క్రమశిక్షణనూ గాలికి వదిలేశారు పార్టీలోనే అంతర్గతంగా మరో పార్టీని ఆర్గనైజు చేశారు. ఈనాడు పశ్చిమ బెంగాల్ ఉగ్రవాదులు నక్సల్‌బరీ పోరాట సంఘీభావ కమిటీ పెట్టినట్లుగానే. వారు ఆనాడు [illegible] సంఘాలనే పేరిట తమ చర్యలను కొనసాగించారు. పార్టీ కార్యాలయాలనూ, ముద్రణాయంత్రాలనూ, పత్రికలనూ బలవంతంగా ఆక్రమించుకొనేందుకు దాడులు సైతం చేశారు. ఒక్కమాటలో చెప్పాలంటే యీనాడు తమ పార్టీలోని ఉగ్రవాదులు చేస్తున్న పనులనే ఆనాడు వారూ చేశారు.

నేటి కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం ఆనాడు వారిని పార్టీ విచ్ఛిన్న చర్యలు కట్టిపెట్టవలసిందనీ, పార్టీ పద్ధతులను అవలంబించాలనీ, చేతనైతే మెజారిటీని తమ వైపుకు తెచ్చుకోవలసిందనీ చెప్పింది. భారత కమ్యూనిస్టుపార్టీని [illegible] పంథాకు [illegible] వద్దని, మా పార్టీ అంతరంగిక వ్యవహారాల్లో తలదూర్చవద్దని, పార్టీని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు (ఈనాడు మార్క్సిస్టు పార్టీ విషయంలో చేస్తున్న లాంటివే) మానవలసిందని, మేము ఆనాడు చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి చెప్పవలసి వచ్చింది.

గుణపాఠం తీసుకున్నది శూన్యం

నాల్గవ సాధారణ ఎన్నికల ఫలితాల నుంచిగానీ, ఎన్నికల అనంతరం దేశ పరిస్థితి నుంచి గానీ, తమ పార్టీలో యిటీవల జరుగుతున్న ఘటనల నుంచిగానీ, మార్క్సిస్టు పార్టీ అధికార నాయకత్వం ఎలాంటి గుణపాఠం తీసుకున్నట్లు కన్పించదు. వారు కమ్యూనిస్టుపార్టీపై అపవాదులనూ, అబద్ధాలనూ తిట్లనూ ఉధృతం చేయటం ద్వారా, కమ్యూనిస్టుపార్టీనే తమ ప్రధాన శత్రువుగా ఎంచి దానిపై పోరాటం ద్వారానే తమ నాయకత్వానికి యీనాడు ఎదురవుతున్న చిక్కులన్నింటినీ అధిగమించగలమని భావిస్తున్నట్లు కన్పిస్తున్నది.

నాల్గవ జనరల్ ఎన్నికల అనంతరం మార్క్సిస్టు పార్టీ వారి కేంద్ర కమిటీ ఆమోదించిన నాలుగు ప్రధాన డాక్యుమెంట్లలో యిందుకు పుష్కలంగా ఉదాహరణలు కన్పిస్తాయి. ఈ సంవత్సరం జూలై 23 వ తేదీ నాటి పీపుల్స్ డెమాక్రసీ పత్రికలో శ్రీ బసవపున్నయ్య రాసిన "[illegible]" అనే శీర్షిక క్రింద "వ్యాసం యీ ధోరణికే పతాకస్థితి. ఈ వ్యాసంలో ఆయన కమ్యూనిస్టుపార్టీపై తాను గుప్పించగలిగిన నిందాపూర్వకమైన పదజాలం అంతటినీ గుప్పించారు.

"అభివృద్ధి నిరోధకుల, విప్లవ ప్రతీఘాతకుల ప్రచారాకర ఏజంట్లు", కమ్యూనిస్టు వ్యతిరేక అభివృద్ధి నిరోధకుల బంట్లు" 'మితవాద అవకాశవాదపు గబ్బులో మునిగిన కపటం', '[illegible]' "రివిజనిస్టు [illegible]" యిలా [illegible].

దేనికింత ఆవేశం?

ఇంతా అయితే కమ్యూనిస్టుపార్టీపై యీ తిట్లన్నీ దేనికోసం? తమపార్టీలో తలెత్తిన వామపక్ష ఉగ్రవాదాన్ని ఓడించాలంటే, మార్క్సిస్టుపార్టీ నాయకులు విచ్ఛిన్నకర సిద్ధాంతాలను [illegible]. రివిజనిజంపై వ్యతిరేకంగా పోరాటం పేరుతో కమ్యూనిస్టుపార్టీపై దాడిచేయటం మానాలని. కమ్యూనిస్టు ప్రజాతంత్ర ఐక్యత కోసం కృషి చేయాలని హితవు చెప్పిన పాపానికి కమ్యూనిస్టు పార్టీని తిట్టిపోసేందుకు శ్రీ బసవపున్నయ్య. "న్యూఏజ్" (కమ్యూనిస్టు పార్టీ వారపత్రిక) సంపాదకీయంలో నుండి [illegible] వాక్యాన్ని. [illegible]

"[illegible] చైనా నాయకుల [illegible] మార్క్సిస్టు [illegible] ప్రభావం [illegible] తీసుకుంటున్న [illegible]. చైనా నాయకుల [illegible] చేసుకుంటూ, [illegible]

[illegible] 1967 న [illegible] వ్రాసింది:

"పార్టీలో [illegible] అనేది ఎంతమాత్రం [illegible] పరిష్కారానికి [illegible] అని లెనిన్ చెప్పిన [illegible] కమ్యూనిస్టు పార్టీని కేంద్రీకృత [illegible] నిర్మించాలని. [illegible] కమిటీలు [illegible] లెనిన్ చెప్పిన [illegible] ?"

లెనిన్ ఆదేశాలు 1962 లో ఏమైనాయి?

పార్టీ చీలడానికి ముందు అనేక సంవత్సరాలుగా మార్క్సిస్టు నాయకులు ఇప్పుడు తమ పార్టీలోని ఉగ్రవాదులకు చెప్పిన ఈ లెనిన్ ఆదేశాలన్నింటికీ వ్యతిరేకంగా నడిచారు 1962 లో చైనా దురాక్రమణ జరిగినప్పుడు వారు భారత కమ్యూనిస్టుపార్టీలో మరొక పార్టీని నిర్మించడానికి సకల ప్రయత్నాలూ చురుకుగా చేశారు. ప్రత్యేక పత్రికలు నడిపారు. ప్రత్యేక సభలు జరిపారు. [illegible] పార్టీ [illegible] ఉల్లంఘించారు. వ్యక్తిగతంగాను [illegible] ప్రచారం చేశారు.

ఇంత చేసినా తాము మైనారిటీ స్థితిలో ఉన్నట్లు గ్రహించిన మీదట చివరకు 1964 లో పార్టీని చీలదీశారు. లెనిన్ చెప్పిన ఈ ప్రవచనాలన్నింటినీ వీరు అప్పుడు జ్ఞప్తిలో ఉంచుకొని ఉంటే, మన పార్టీ అసలు చీలేది కాదు. దేశంలో ఉన్న వామపక్ష, ప్రజాస్వామిక శక్తులను ఐక్యపరిచే చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చడానికి తగిన బలాన్ని కల్గి ఉండేది. అభివృద్ధినిరోధకమైన, అవినీతితో కుళ్ళిపోయిన కాంగ్రెస్ తెచ్చిపెట్టిన ప్రస్తుత దుర్గతినుండి దేశాన్ని రక్షించి ఉండేది.

కాని ఆరోజున పార్టీని చీల్చడాన్ని శ్రీ బసవపున్నయ్య సమర్థించుకుంటున్నారు. ఇందుకు ఈయన చెబుతున్న బూటకపు వాదనలు ఏమిటి? "ప్రజాస్వామిక పద్ధతిని పార్టీ మహాసభ జరపడానికి. సిద్ధాంత రాజకీయ విధానాలను పార్టీ నిబంధనలు, సూత్రాల పరిధిలో పరిష్కరించడానికి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం తిరస్కరించింది" అట అదీ ఈయన వాదన.

మెజారిటీ సంపాదించే ఆశ లేక...

ప్రస్తుత మార్క్సిస్టుపార్టీ నాయకత్వం పార్టీని చీల్చడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్న సమయంలోనే భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పార్టీ మహాసభను త్వరలో జరపాలని నిశ్చయించింది. అసలు రహస్యం ఏమిటంటే, పార్టీ మహాసభలో తాము మెజారిటీ సంపాదించ గల్గుతామని ఆశలేక పోవడంవలననే వారు పార్టీ నుండి చీలిపోయారు.

మార్క్సిస్టు పార్టీకి వ్యతిరేకంగా జరిగిన "ఘోర నేరంలో భాగస్వామ్యం" అనే ఆరోపణను శ్రీ బసవపున్నయ్య మాపై వేయటం చాలా విచిత్రమైన విషయం. చైనా కమ్యూనిస్టు పార్టీని, పెకింగ్ రేడియోను "ఘోర నేరంలో భాగస్వాములు" అని శ్రీ బసవపున్నయ్య న్యాయంగా అనాలి. ఎందుకంటే, భారత ప్రభుత్వానికి, అభివృద్ధి నిరోధక పార్టీలకు అనువైన సమాచారాన్ని చైనా కమ్యూనిస్టు పార్టీ, పెకింగ్ రేడియో అందించుతూ వచ్చాయి. భారత ప్రభుత్వం మార్క్సిస్టు నాయకులమీద దాడి చేయటానికేగాక, దేశంలోని ప్రజాస్వామిక శక్తుల ఐక్యతను, కాంగ్రెసేతర ప్రజా ప్రభుత్వాలను నాశనం చేయడానికికూడా ఈ సమాచారం ఉపయోగపడుతుంది. చైనా కమ్యూనిస్టు నాయకులు మూడేళ్ళ క్రితం భారత కమ్యూనిస్టుపార్టీని విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్న తరువాత ఇప్పుడు మార్క్సిస్టు పార్టీని విచ్ఛిన్నంచేసే కర్తవ్యాన్ని తలపెట్టుకున్నారు. ఇప్పుడు భారతదేశంలో నిజమైన మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ లేదని, విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోయే మార్క్సిస్టు, లెనినిస్టులు కొంతమంది ఉన్నారని వీరు ప్రచారం చేస్తున్నారు. అంటే దాని అర్థం మార్క్సిస్టు పార్టీ నిజమైన మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ కాదని. అన్నిచోట్ల బెంగాల్. కేరళల్లోని మిశ్రమ మంత్రివర్గాలు, [illegible] ప్రమాదకారులు [illegible] అని వీరు ప్రకటించారు.

"మావో వెలిగించిన నిప్పురవ్వ"లు

కోరాపుట్. శ్రీకాకుళం మొదలైన [illegible] విప్లవ పోరాటాలను [illegible] ఈ ప్రయత్నాలకు ఉపయోగపడుతున్నాయని చెబుతున్నారు. నక్సల్‌బరీని ఒక ప్రత్యేకమైన అగ్నిజ్వాలను వ్యాపింపచేయగల నిప్పురవ్వగా వీరు ప్రకటిస్తున్నారు. "[illegible] పోరాటాన్ని [illegible] ఇది ఇతరచోట్ల [illegible] పోరాటాలను [illegible] కల్పిస్తుంది." "భారత దేశంలోని అనేక ప్రాంతాలు నక్సల్‌బరీ పథంలో [illegible]" అని చైనా [illegible] అంటున్నారు.

అంతేగాదు "[illegible]" [illegible] భారత [illegible] మావో [illegible] అనే నిప్పురవ్వ [illegible] "మన ఇంటిముంగిలంతా వెలిగి పోతోంది" అని నక్సల్‌బరీని వీరు అభివర్ణిస్తున్నారు.

శ్రీ బసవపున్నయ్య చెప్పిన "దారుణమైన కృత్యము" [illegible] చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం అద్భుతమైన సాక్ష్యాన్ని ఇస్తున్నదని [illegible] శ్రీ బసవపున్నయ్యకు ఇంత [illegible] ఏమి కావాలి?

చైనా నాయకులు. ఈ విధంగా చెబుతున్నప్పటికీ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో 1966 జూలై 22 వ తేదీన చేసిన ప్రకటనలో చైనా కమ్యూనిస్టుపార్టీతో "భిన్నాభిప్రాయం" మాత్రమే ప్రకటించుకోవడంలో అర్థం ఏమిటి? "ఈ పోరాటం (నక్సల్‌బరీ) గురించి పెకింగ్ రేడియో చెప్పినట్లు వెలువడిన యావత్తు అంచనా మార్క్సిస్టుపార్టీ అంచనాలతో పూర్తిగా భిన్నంగానుంది."

చైనా కమ్యూనిస్టుపార్టీ "అంచనా" అనీ, "పూర్తిగా భిన్నంగా" ఉందనీ మాత్రమే చెప్పడం ఏమిటి? చైనా కమ్యూనిస్టు పార్టీ చేస్తున్న ఇతర విచ్ఛిన్నకర కార్యకలాపాలను ఎందుకు విమర్శించరు? ఈ విచ్ఛిన్న కార్యకలాపాలు భారతదేశంలోని ప్రతీఘాత శక్తులను మాత్రమే గాక ప్రపంచ సామ్రాజ్యవాదులకు కూడా తోడ్పడుతున్నాయే! కొనకు మార్క్సిస్టుపార్టీ విచ్ఛిన్నానికికూడా తోడ్పడుతున్నాయే!

ఇటీవలవరకు భారత కమ్యూనిస్టు ఉద్యమ [illegible] సమూహంలో ఒకరైన, మార్క్సిస్టు పార్టీలో ఒకరైన శ్రీ ముజఫర్ అహ్మద్ "నక్సల్‌బరీ గురించి పెకింగ్ రేడియో ప్రసారంలో చెప్పిన విషయాలే నిజమైతే చైనా నాయకులపై మాకు విశ్వాసంపోతుంది" అని చెప్పక తప్పలేదు. చైనా కమ్యూనిస్టు నాయకత్వ విధానాల హానికరమైన, విచ్ఛిన్నకరమైన స్వభావం, ఆచరణల గురించి - భారత కమ్యూనిస్టు నాయకత్వం 1962 లోనే గుర్తించింది. ఇప్పుడు వారికి అనేక కష్టమైన అనుభవాలు కల్గినతో మార్క్సిస్టు పార్టీ నాయకత్వం దీన్ని గురించి యిప్పుడు గ్రహించడం మొదలు పెట్టింది.

కాగా, పోగా శ్రీ బసవపున్నయ్యకు ఒక ప్రశ్న వేయాలని ఉంది:

"మా తీర్మానాల నుండి ప్రకటనల నుండి భారతప్రభుత్వం కొంత సమాచారం ఉపహరించినందుకుగాను మమ్మల్ని ప్రాసిక్యూషన్ సాక్షులని మీరు లోగడ దూషించారు. ఇప్పుడు మీరు అనేక వ్యాసాలలో ఉగ్రవాదులను వారు సాయుధ విప్లవానికి దిగారనీ, సి. ఐ. ఎ. ఏజంట్లుగా వ్యవహరించుతున్నారనీ, ప్రభుత్వ ఏజంట్లుగా ప్రవర్తించుతున్నారనీ, ఖండించుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మీ వ్యాసాలను వారికి వ్యతిరేకంగా ఉపహరించితే ఏమి చేస్తారు. ప్రాసిక్యూషన్ సాక్షులుగా తయారవుతారని మీరు అంటుంటారా?"

శ్రీ బసవపున్నయ్య, శ్రీ రణదివే గార్లు వ్రాస్తున్న వ్యాససరంపరల ద్వారా నేను భారత కమ్యూనిస్టు, ప్రజాస్వామిక ఉద్యమాలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను పరిశీలించడంద్వారా కొంత పునశ్చరణ చేసుకోవడానికి వీలవుతుంది,

భారత రాజ్యాంగం. నయావలస రాజ్యాంగం కాదని, భారతదేశం అమెరికా సామ్రాజ్యవాదుల చేతుల్లోకి అప్పుడే జారిపోలేదని, అమెరికా [illegible] నుండి భారత స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలని ఉన్నదనీ పార్లమెంటరీ [illegible] ఇంకా ముగిసిపోలేదని, కాంగ్రెసును ఓడించడానికి ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఏర్పరచడానికి వాటిని వినియోగించుకోవాలనీ మీరు చేసిన ప్రకటన ప్రజాస్వామిక [illegible] ఉపయోగకరంగా ఉంటుంది

ఏ యితర అంశంకంటే భారత కమ్యూనిస్టుపార్టీకి, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి ఉమ్మడిగా ఉండే విషయాలు చాలా ఉన్నాయి. ఈ రెండు పక్షాల ఐక్య కార్యాచరణ "చాలా కీలకమైనది". "అది నావశ్యకం" అని మా పార్టీ చాలాసార్లు ప్రకటించింది. మార్క్సిస్టు పార్టీ, మా పార్టీ కలిసి ఐక్యంగా అన్ని స్థాయిల్లోనూ, అన్ని రంగాలలోను పని చేయాలి. అదే సమయంలో మా పార్టీ మౌలిక రాజకీయ, సిద్ధాంత విధానాలను స్వతంత్రంగా తన వేదికనుండి చెప్పుకుంటూ అందుకోసం పోరాడుతూనే ఉండాలని అన్ని పార్టీ యూనిట్లకు ఆదేశించాం.

మార్క్సిస్టుపార్టీలో ఆధిక్యత గలిగిన నాయకత్వం భారత కమ్యూనిస్టుపార్టీపట్ల తన మొండి ద్వేషాన్ని వదలి నేడు మన దేశం ఎదుర్కొంటున్న క్లిష్ట స్థితిలో ప్రజాస్వామిక ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి భారత కమ్యూనిస్టు పార్టీతో చేయి కలుపుతుందా?

"ఉగ్రవాదాన్నిగాని. దాని దుస్సాహసిక వ్యక్తీకరణలనుగానీ ఎదుర్కోవడం ఎలా సాధ్యం? కాని మనకు మార్క్సిస్టుపార్టీ వారి పత్రికల్లోనూ. వేదికలపైనా. వారు నిర్విరామంగా చైనావారి సిద్ధాంత రాజకీయ వాదనలు సమర్థిస్తూ జరిపే ప్రచారమే కన్పిస్తుంది తప్ప విమర్శ ఎక్కడా గోచరించదు.

"మార్క్సిస్టుపార్టీ నాయకులు తమ అనుయాయుల మధ్య సాగిస్తున్న దుష్ప్రచారం ఫలితాల్ని అనుభవించక తీరదు. కనీసం నక్సల్‌బరీ ఉదంతం తర్వాత వారి నాయకుల్లోనూ, అనుయాయుల్లోనూ స్వీయ విమర్శ పునరాలోచన కలిగించాలి. నక్సల్‌బరీ తిరుగుబాటు దారుల పైనా, అలాంటి యితరులపైనా క్రమశిక్షణా చర్యలు తీసుకున్నంత మాత్రాన సరిపోదు. మార్క్సిస్టు పార్టీలో స్వీయ సైద్ధాంతిక [illegible] కార్యక్రమం తక్షణం అవసరం. అందుకు పైగాంటి క్రమశిక్షణా చర్యలు [illegible] మ్నాయం కావాలి.

"అంతేగాక, రివిజనిజానికి వ్యతిరేక పోరాటమనే పేరిట తాము కమ్యూనిస్టుపార్టీపై జరిపే దాడులను విరమించనిదే వారు తమ మధ్య ప్రబలిన వామపక్ష ఉగ్రవాదాన్ని నిర్మూలించలేరు. కమ్యూనిస్టు పార్టీపట్ల తమ దురభిప్రాయాలను తొలగించుకోనిదే, అన్నిటికంటె ముఖ్యం కమ్యూనిస్టు ప్రజాతంత్ర ఐక్యతాభావాన్ని పెంపొందించుకోనిదే వారు వామపక్ష ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటం యిలాంటి ఐక్యతా సాధన పోరాటంతో విడదీయ వీలులేని విధంగా ముడిపడివుంది"

నేనిక్కడ ఒక విషయం స్పష్టంగా చెప్పక తప్పదు. అదేమంటే, మార్క్సిస్టు పార్టీ నాయకులు తమ నెదుర్కొంటున్న చిక్కులను అధిగమించ గలగాలంటే. వారు తమ పార్టీ ఐక్యతను కాపాడుకో గలగాలంటే. కమ్యూనిస్టుపార్టీని [illegible] సంఘాలు వారు విసర్జించాలి. ఆ [illegible] తప్పదు. అంతేగాదు. దానివల్ల వారిపార్టీ మరింత ఛిన్నాభిన్నమైపోతుంది.

బసవపున్నయ్యగారి తిట్లకు సమాధానం పొందే యోగ్యత [illegible] మైన "[illegible]" అనే [illegible] ఒక్కటి ఆయనకు గుర్తు చేసి [illegible] అయితే ఆయన తన వ్యాసంలో లేవనెత్తిన కొన్ని అంశాలను మాత్రం పరిశీలించడం అవసరం.

"కొంతమంది వ్యక్తులు, కొన్ని గ్రూపులు (మార్క్సిస్టు పార్టీలో) రివిజనిజం పట్ల తమ మౌలికమైన ద్వేష భావం ఫలితంగానూ [illegible] ఫలితంగానూ, [illegible] గురికావచ్చు." అని బసవపున్నయ్య గొప్ప సూక్తీకరణ చేశారు. అయితే, వారి పార్టీ కేంద్ర కమిటీ పొలిట్‌బ్యూరో నిర్మాణ తీర్మానంలో చెప్పినట్లు, రివిజనిజాన్ని, మార్క్సిస్టు [illegible] వాదాన్ని కమ్యూనిస్టుపార్టీకి వదలి పెట్టేసి, 'నిజమైన' మార్క్సిస్టు లెనినిస్టుపార్టీని పెట్టుకున్న [illegible] "[illegible]" [illegible] "ఈ పార్టీ (మార్క్సిస్టు పార్టీ) అభివృద్ధికి. ప్రజా [illegible] అభివృద్ధికి [illegible]" [illegible] ఉగ్రవాదులు [illegible] చేస్తున్న [illegible]. మరి వారి [illegible] ఎలా ఎదుర్కొంటారు? [illegible] మార్క్సిస్టుపార్టీ [illegible] తాము ఒక 'కల్పిత రివిజనిజాన్ని' సృష్టించుకున్నారు. అది [illegible] అంటుకని వారు [illegible] "[illegible]" [illegible] అని, "[illegible]" [illegible] పోరాటాన్ని [illegible].

తమలోని ఉగ్రవాద తరగతి తమపై చేసే రాజకీయ [illegible] మార్క్సిస్టు పార్టీ నాయకులు. లెనిన్ చెప్పిన [illegible] ద్వారానూ. [illegible] వారు నాయకులు కొందరిని [illegible] చేస్తున్నారు. [illegible] ప్రయత్నిస్తున్నది

తమ పొలిట్‌బ్యూరో నిర్మాణ [illegible] చేసిన తీర్మానాన్ని 'పీపుల్స్ డెమాక్రసీ'

మావో విధానాలకు లిషావ్ చీ ప్రతిఘటన

కొనసాగుతున్నదని మాస్కో రేడియో వ్యాఖ్య

లండన్, ఆగస్టు 5

గతపై గత సంవత్సర కాలంలో మావో అనుచరులు చేసిన విమర్శలకు చైనా అధ్యక్షుడు లిషావ్‌చీ యిటీవల ఇచ్చిన సమాధానాలను ఇప్పుడు పెకింగ్ అంతటా పంచుతున్నారు.

తన తర్కాలన్నీ పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయాలకు అనుగుణంగానే వున్నవని ఆయన స్పష్టం చేశారని మాస్కో రేడియో నేడు తెలియజేసింది

మావో నాయకత్వంతో ఆయన విభేదిస్తున్నారు మావో బృందం వారి విధానాలను ఆయన తిరస్కరిస్తున్నారు అని మాస్కో రేడియో వివరించింది

లఘు పరిశ్రమల స్థాపనకు కేంద్రం సహాయం

హైదరాబాద్, ఆగస్టు 5

దేశంలో లఘు పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు కేంద్రం సహాయం చేస్తుందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడిక్కడ చెప్పారు.

పరిశ్రమల సమాచార కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ, లఘుపరిశ్రమల నిర్మాణంలో ఎదురయ్యే అనేక ఆటంకాలను తొలగించదామన్నారు.

ఇప్పుడున్న ఇబ్బందుల్లా ముడిపదార్థాలు. విదేశ మారకద్రవ్యం. ఈ కొరతలను రుణాల మంజూరును ఎక్కువచేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ప్రతివారు లఘు పరిశ్రమల నిర్మాణాన్ని ప్రోత్సాహపరచాలన్నారు. సాంకేతిక శిక్షణ పొందిన వ్యక్తుల. ఇంజనీర్ల నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఇదొక్కటే మార్గమన్నారు.

అలెప్పీలో పీచుపనివారి ఒక్కరోజు సమ్మె

అలెప్పి, ఆగస్టు 5

5 వేల మంది పీచు పనివారు నేడు లాంఛనప్రాయ సమ్మెను జరిపారు.

మార్క్సిస్టు ఐ.ఎన్.టి.యు.సి. సంఘాల ఆధ్వర్యంలో ఇది జరిగింది. రాష్ట్ర కార్మిక మంత్రి నిన్న త్రైపాక్షిక సమావేశం జరిపారు. అయితే చర్చలు ముగియలేదని ఆగస్టు 22 న తిరిగి చర్చలు జరుగుతాయనీ కార్మిక సంఘాలకు చెందిన ఒక ప్రతినిధి చెప్పారు.

బొంబాయి రేవు కార్మికుల సమ్మె విరమణ

బొంబాయి, ఆగస్టు 5

బొంబాయి రేవు ఉద్యోగుల సంఘానికి చెందిన రేవు పనివారు వారం రోజులనుండి చేస్తున్న సమ్మెను విరమించారు.

కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ చేసిన పరిష్కార సూచనలను తాము అంగీకరించామని, తాము పారిశ్రామిక న్యాయస్థానానికి ఈ విషయంలో వెళ్ళదల్చుకున్నామనీ బొంబాయిపోర్టు ట్రస్టు ఎంప్లాయీస్ యూనియన్ పత్రికలవారికి విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పంజాబు-హరియానా శాసనసభ్యుల బైఠాయింపు సమ్మె

చండీఘర్, ఆగస్టు 5

పంజాబ్ హరియానా, ఢిల్లీల మధ్య ప్రయాణించే 17 వేల ట్రక్కులు నేటి అర్ధరాత్రినుండి రవాణానునిలిపివేస్తాయని తెలుపుతూ పంజాబ్. హరియానా శాసనసభ్యులు 5 గురు నేడు సచివాలయంలో నిరవధిక బైఠాయింపు సమ్మె ప్రారంభించారు.

హరియానా ప్రభుత్వం ఇటీవల సరుకుల రవాణా పన్నును 50 శాతం పెంచినందుకు నిరసనగా పంజాబ్-హరియానా పౌర వాహనాల యూనియన్ సమ్మెకు పిలుపిచ్చింది.

శాసనసభ్యులతో పాటు వారి అనుయాయులు అనేక మంది ఆ భవనంలోకి ప్రవేశించి ఒక ప్రక్కన నేలను ఆక్రమించుకొని కూర్చున్నారు.

ఈ శాసనసభ్యుల్లో కాంగ్రెసు. జనసంఘ్, మాస్టర్ అకాలీదళ్ సభ్యులున్నారు.

రేయాన్ సిల్కు ఎగుమతులలో ప్రభుత్వ సంస్థకు అభివృద్ధి సమితి సహకారం

న్యూఢిల్లీ, ఆగస్టు 5

సిల్కు రేయాన్ వస్త్రాల ఎగుమతి అభివృద్ధి సమితి ప్రభుత్వ వాణిజ్య సంస్థకు సిల్కు రేయాన్ ఉత్పత్తులను ఎగుమతిచేసే విషయంలో సహకరించటానికి అంగీకరించింది.

వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్‌తో సమితి ప్రతినిధుల సమావేశానంతరం ఈ నిర్ణయానికి వచ్చారు.

ఇంతకు పూర్వం సమితి తాము ప్రభుత్వ వాణిజ్య సంస్థతో సహకరించమని ఒక తీర్మానం చేసింది.

కాని ఇపుడా తీర్మానాన్ని వారు ఉపసంహరించుకున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 5

ఆగస్టు 26 నుండి టోక్యోలో జరగనున్న ప్రపంచ విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలలో భారతీయ విశ్వవిద్యాలయాల తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు శ్రీ ఎ. కె. [illegible] (మద్రాసు), శ్రీ యస్. మిశ్రా (హైదరాబాద్) లను ఎన్నిక చేశారు.

అంతర్ విశ్వవిద్యాలయాల బోర్డు [illegible] అసోసియేషను [illegible] ఎన్నిక చేసింది.

అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని తుదముట్టిస్తేనే నీగ్రోలకు ముక్తి

నీగ్రో అతివాద నాయకుని స్పష్టీకరణ

హవానా, ఆగస్టు 6

పెట్టుబడిదారీ వ్యవస్థనూ, ఉత్తర అమెరికా సామ్రాజ్యవాదాన్ని నిర్మూలించడం ఒక్కటే జాతి వివక్ష సమస్యకు పరిష్కారం అని అమెరికాలో వేరే నీగ్రో రాజ్యం ఏర్పడాలని ఆందోళన చేస్తున్న నీగ్రో నాయకుడు కార్ మైకేల్ నేడిక్కడ హవానారేడియోలో విలేకరికా జరిపిన ఒక గోష్ఠిలో స్పష్టం చేశారు.

ఈ పోరాటంలో నీగ్రోలు సంపూర్ణ విజయమైనా సాధించాలి లేదా సర్వనాశనమైనా పోవాలి.

"నగరాల్లో గెరిల్లా పోరాటం ప్రారంభించడం వినా అమెరికా నీగ్రోలకు గత్యంతరం లేదు. అమెరికా పాలకులు వారిమీద అణుబాంబుల్నిగానీ, మందుల బాంబుల్నిగానీ వెయ్యలేరు. ఏదియేమైనా నీగ్రోలు యిక ఆయుధాలు ధరించక తప్పదు." అని కార్ మైకేల్ అన్నారు.

ఐసెన్‌హోవర్‌కు సుస్తీ

ఆసుపత్రిలో చేరిక

వాషింగ్టన్, ఆగస్టు 6

అమెరికా మాజీ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు ఉదర కోశవ్యాధి. చికిత్సకోసం నిన్న వాల్టర్ రీడ్ సైనిక ఆసుపత్రిలో చేరారు.

నిన్న తన స్వగ్రామమైన గెట్టిస్‌బర్గులో వుండగా ఆయనకు యీ వ్యాధి తీవ్రమైన లక్షణాలు కల్పించాయి.

ఈరోజు మధ్యాహ్నం ఆయనను ప్రత్యేక హెలికాప్టర్‌లో వాల్టర్‌రీడ్ ఆసుపత్రికిగొనివచ్చారు. ఐసెన్‌హోవర్ వయస్సు 76 సంవత్సరాలు.

ఇజ్రాయిల్‌కు అమెరికా ఆహార ధాన్యాల సరఫరా

వాషింగ్టన్ ఆగ. 4

ఇజ్రాయిల్‌కు ఆహార ధాన్యాల రవాణాను అమెరికా పునరుద్ధరించింది

రు. 9 కోట్ల 21 లక్షల 60 వేల ఖరీదుగల గోధుమలను పంపడానికి అమెరికా సమ్మతించింది. ఈ విషయమై వాషింగ్టన్‌లో ఒప్పందం కుదిరింది. ఈ మొత్తాన్ని డాలర్లలో ఇజ్రాయిల్ చెల్లించాలి. ఈ కొనుగోలు చేసేందుకు ఇజ్రాయిల్‌కు అమెరికా దీర్ఘకాలిక రుణాన్ని మంజూరు చేసింది.

ఇజ్రాయిల్ మారకద్రవ్యమయిన పౌండ్లలోనే తిరిగిచెల్లించే ప్రాతిపదికపై రు. 11 కోట్ల 47 లక్షల 50 వేల ఖరీదుచేసే పత్తిగానాన్ని, ప్రత్తి [illegible], పొగాకును, సోయాబీన్సు నూనెను సరఫరా చేసేందుకు కూడా అమెరికా అంగీకరించింది.

ఊహాన్‌లో మావో అనుకూలుర ప్రదర్శన

హాంగ్‌కాంగ్, ఆగస్టు 6

మధ్య చైనాలోని ఊహాన్ నగరంలో మావో అనుకూలురు నేడు అనేక ప్రజా ప్రదర్శనలు జరిపారు. మావో శత్రువులపై పోరాడాలని ఆ ప్రదర్శనల్లో వారు దీక్ష వహించారని పెకింగ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగించిన మావో అనుకూలవర్గ నాయకులు, తాము మావోకొరకు పోరాడుతామని, ఊహాన్‌లోని మావో వ్యతిరేకశక్తులకు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తామని చెప్పారు. కొందరు సైనికులుకూడా ప్రదర్శనలలో పాల్గొన్నారు.

కమ్యూనిస్టుపార్టీలోని 'పెట్టుబడిదారీ' కేంద్ర కార్యాలయాలపైన, పెట్టుబడిదారీ పోకడలపైన దాడులు జరపాలని వక్తలు బోధించారు.

ఊహాన్, హన్‌కౌ, హన్‌యాంగ్ త్రినగరాల మూడింటిలోను ప్రదర్శనలు జరిగాయని పెకింగ్ రేడియో చెప్పింది.

నగరంలో

దుర్గాకళామందిరం	[illegible]
అలంకార్	డాక్టర్ చక్రవర్తి
రాజకుమారి	[illegible] గెలిచిన మానవుడు
శ్రీ వరలక్ష్మి	[illegible] విజయం
శేష్ మహల్	[illegible]
శ్రీనివాస	సి. ఐ. డి.
విజయా	[illegible]
ఈశ్వరమహల్	కాలచక్రం
[illegible]	[illegible]
[illegible]	[illegible] కథ
[illegible]	గుండమ్మ కథ
[illegible]	[illegible]
వరంగ్	[illegible]
[illegible]	[illegible]
[illegible]	తేనెమనసులు
[illegible] (పటమట)	గృహలక్ష్మి

జకార్తాలో గృహ నిర్బంధంలో చైనా దౌత్యాధికారులు

జకార్తా ఆగస్టు 6

ఇండోనీషియాలోని చైనా రాయబారులు అనధికారంగా గృహ నిర్బంధంలో ఉన్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

పెకింగ్‌ను వదలి ఇండోనీషియా రాయబారులు వెళ్ళాలని ఆదేశిస్తూ చైనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రతిగా చైనా రాయబారులను జకార్తాలో గృహనిర్బంధంలో ఉంచబడినట్లు తెలియ వస్తున్నది.

మద్రాసులో బస్సురూట్ల స్వాధీన సమస్య

"పరిహారం చెల్లింపు ఉండబోదు"

(పబ్లిక్ వర్క్స్) మంత్రి స్పష్టీకరణ

తిరుచిరాపల్లి, ఆగస్టు 6

ప్రభుత్వం స్వాధీనంచేసుకొనే బస్సురూట్లకు నష్టపరిహారం చెల్లించే ప్రశ్నలేదని మద్రాసు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ యం. కరుణానిధి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు

దీనికి ప్రత్యామ్నాయంగా 75 మైళ్లకు తక్కువగాని వేరే బస్సు రూట్లను కేటాయించే ప్రతిపాదన వుందని ఆయన చెప్పారు. ఈ విషయమై బస్సు యజమానులందరిని ఆగస్టు 9 వ తేదీన కలుసుకోనున్నానని చెప్పారు. సేలం జిల్లాలోని పెరువలనల్లూర్. అట్టూర్‌రూట్ ప్రభుత్వం అతి త్వరలో జాతీయం చేయనున్నది.

తిరుచ్చి,మదురై, కోయంబత్తూరు పట్టణాలలోని పట్టణ బస్సురూట్లను తక్షణం జాతీయం చేసే ప్రతిపాదన లేదు.

విద్యారంగంలో మద్రాస్ కార్పొరేషన్ ఆదర్శం

తిరుచిరాపల్లి, ఆగస్టు 6

పాఠశాలలలోని బాలబాలికలకు 6 లక్షల రూపాయల విలువగల పుస్తకాలను, పలకలను మద్రాసు కార్పొరేషన్ పంచిపెట్టినట్లు నిన్న ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎం. కరుణానిధి వెల్లడించారు.

దీన్ని ఆదర్శంగా తీసుకొని మున్సిపాలిటీలు, పంచాయతీలు బాలబాలికలకు పుస్తకాలను పంచిపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాజీ రాజాలపై శ్రీ రాజాజీ ప్రేమానురక్తి

రాజ భరణాల రద్దుపై వితండ వాదన

మద్రాసు, ఆగస్టు 6

మాజీసంస్థానాధీశులకు చెల్లిస్తున్న రాజభరణాలు పింఛను వంటివనీ, రాజ్యాంగరీత్యా కల్పించిన హక్కులను ఏమాత్రం ప్రభుత్వం ఉల్లంఘించరాదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు చెప్పారు.

స్థానిక స్వతంత్రపార్టీ శాఖ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ పై విషయాన్ని చెప్పారు.

'రాజభరణాల రద్దు సమస్యను కోర్టుకు తీసుకెళ్ళరాదన్న కేంద్ర న్యాయ మంత్రియొక్క అభిప్రాయం తప్పు' అని ఆయన చెప్పారు.

రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడే ఈ రాజభరణాల ప్రశ్న ఉత్పన్నమైందనీ, కీ॥ శే॥ సర్దార్ వల్లభాయ్‌పటేల్ అప్పుడే హామీ యిచ్చారనీ, ఆ హామీని నిలబెట్టుకోవాలని రాజగోపాలాచారి అన్నారు.

రాజభరణాల రద్దును గురించి మాట్లాడటం అంటే మాజీ సంస్థానాధీశులను బెదిరించటమే నన్నారు.

భారత ప్రభుత్వం తన స్వంత [illegible] మూసంచేయడా. ధనాన్ని ఇచ్చేందుకు తాను ఎలా కారకుడవ్వాలని అమెరికాను అడగదా? అని ఆయన ప్రశ్నించారు.

కేంద్రం వైఖరికి నిరసనగా గోహాటీ హర్తాళ్

గౌహతి, ఆగస్టు [illegible]

గౌహతి [illegible] నియ్యంత్రణకు పరపరా చేయటంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న [illegible]కి నిరసనగా గౌహతి [illegible] పార్టీమైన [illegible] ఒక్కరోజు రాష్ట్ర వ్యాపితంగా హర్తాళ్ జరుపవలసిందిగా పిలుపు నిచ్చింది.

దుర్గాపూర్‌లో జట్లవారి నిరాహార దీక్ష

కలకత్తా ఆగస్టు 6

దుర్గాపూర్ ప్రాజెక్టు సంస్థ కార్మికులు నిరాహార దీక్ష జరుపుతున్నారు.

[illegible] కోర్కెలు [illegible] ఈ కార్మికుల [illegible].

ఆగస్టు 23 నుండి ఐ. ఎన్. టి. యు. సి. ఆధ్వర్యంలో నిరాహార దీక్ష జరుపుతున్నది.

ఆగస్టు 1 నుండి కలకత్తాలోని అధికార కార్యాలయంవద్దనిరాహారదీక్ష ప్రారంభించారు.

మేనేజిమెంటుకూ కార్మికులకూ మధ్య ఈ కోర్కెల విషయంలో సంప్రదింపులు జరుగుతున్నవనీ అవి ఫలించే సూచనలున్నవని ప్రాజెక్టుకు చెందిన ఒక అధికార ప్రతినిధి పత్రికలవారికి చెప్పారు.

కార్మికసంఘాల ఆధ్వర్యంలోని దుర్గాపూర్ ఉద్యోగుల సంఘం ఈ కోర్కెల పైనే ఆగస్టు 10 నుండి నిరవధిక సమ్మె నోటీసును మేనేజిమెంటుకు ఇచ్చారు.

కేరళ విద్యార్థులకు నంబూద్రిపాద్ విజ్ఞప్తి

సమ్మె ప్రతిపాదన విరమించాలని

తిరువనంతపురం. ఆగస్టు 6

ఆహార సమస్యపై రేపటినుండి సమ్మె ప్రారంభించ నున్న విద్యార్థులకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ఒక విజ్ఞప్తి చేస్తూ ఆందోళనోద్యమ ప్రతిపాదనను విరమించ వలసిందిగా కోరారు.

రెండు వారాల అనంతరం కేరళ రాష్ట్రంలోని విద్యా సంస్థలు రేపు తిరిగి తెరువబడనున్నాయి.

రాష్ట్రంలో ఆహార పరిస్థితివల్ల విద్యార్థులు యిప్పటికే కొన్నిరోజులు అధ్యయన కాలాన్ని కోల్పోయారని. మరికొన్నిరోజులు వారు నష్టపడితే, వారి భవిష్యత్తుకే నష్టం వాటిల్లగలదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆహార సమస్యతో సహా విద్యార్థి డిమాండ్లు అనేకసమస్యలపై విద్యార్థి సంఘాల ప్రతినిధులను ఆగస్టు10 సాయంత్రం తనతో చర్చించవలసిందిగా శ్రీనంబూద్రిపాద్ ఆహ్వానించారు.

బీహార్ సహాయ నిధికి సికింద్రాబాద్ విద్యార్థుల విరాళం

హైదరాబాద్, ఆగస్టు 6

సికింద్రాబాద్ ఆర్ట్స్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్, విద్యార్థులు కలసి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి 4 వేల రూపాయల చెక్కును బీహార్ సహాయనిధికి సమర్పించారు.

బీహార్ యూనివర్సిటీ కాలేజి అధ్యాపకుల సమ్మె నిర్ణయం

ముజఫర్‌పూర్, ఆగస్టు 6

బీహార్ విశ్వ విద్యాలయానికి అనుబంధించబడిన కళాశాలలోని అధ్యాపకులతో సమానంగా తమకు కూడా జీతనాతాలు ఇవ్వాలని డిమాండ్‌చేస్తూ బీహార్ విశ్వ విద్యాలయ కళాశాల అధ్యాపకులు ఆగస్టు 9, 10 తేదీలలో మూకుమ్మడిగా సెలవుపెట్టి నిరసనసమ్మె చేయనిశ్చయించుకొన్నారు. ఇప్పుడు జరుగుతున్న యూనివర్సిటీ పరీక్షలను సైతం బహిష్కరించవలెనని వారు నిశ్చయించుకున్నారు.

మైసూర్ మంత్రుల జీతాల హెచ్చింపు

బెంగుళూరు, ఆగస్టు 6

నేడు మైసూర్ రాష్ట్ర శాసనసభలో మంత్రుల జీతాల హెచ్చింపు బిల్లు, శాసన సభ్యుల జీతాల హెచ్చింపు బిల్లులను ఆమోదించారు.

మంత్రుల జీతాల హెచ్చింపు బిల్లు ప్రకారం మంత్రి జీతం 900 రూపాయల నుంచి 1200 లకు పెరుగుతుంది. కరువు భత్యం, ప్రయాణ ఖర్చులుకూడా పెరుగుతాయి. ఉపమంత్రులకు 600 రూపాయల నుంచి 900 కు పెరుగుతుంది. ఇంత కాలం ఉపమంత్రులకు వాహన సదుపాయం లేదు. ఇప్పుడు వారికి [illegible]

మంత్రులజీతాలు, ఇతర అలవెన్సులలో హెచ్చింపువల్ల సాలీనా 3 లక్షల 58 వేల 180 రూపాయలు అదనపు ఖర్చు ఉంటుంది.

శాసనసభ్యుల జీతాలు 250 రూ.లనుండి 400 రూపాయలకు పెరుగుతాయి. స్పీకరు, ఉపసభాధ్యక్షుడు, శాసనసభ అధ్యక్షుల జీతాలు, ఎలవెన్సులు పెరుగుతాయి. దానికి అదనపు ఖర్చు సాలీనా 4,33,560 రూపాయలు.

'హరియానా శాసనసభను తక్షణం సమావేశపర్చాలి'

కాంగ్రెస్ సభ్యుల డిమాండ్

చండీగఢ్, ఆగస్టు 6

81 మంది సభ్యులుగల హరియానా శాసనసభలో 31 మందికాంగ్రెస్ సభ్యులు [illegible] ఒక్కరు 46 మంది బలంతో [illegible] శ్రీ దేవీలాల్ [illegible] చెప్పారు.

రాష్ట్రపతి [illegible] అధికారాన్నుండి తొలగించేందుకు తక్షణం శాసనసభను సమావేశపరచాలని ఈ వారాంతంలో [illegible] గవర్నర్ శ్రీ [illegible] సింగ్‌కు సమర్పిస్తామని వారు పత్రికా గోష్ఠిలో చెప్పారు.

లౌకిక ఐక్యసంఘటన కూడా [illegible] గవర్నర్ ముందు [illegible] అని వారు చెప్పారు.

పంజాబ్, హర్యానాలలో లారీ యజమానుల సమ్మె

చండీగఢ్ ఆగస్టు 6

సరుకుల రవాణాపై పన్ను 50 శాతం హెచ్చించినందుకు నిరసనగా పంజాబ్, హర్యానా, ఢిల్లీల మధ్య తిరిగే 17 వేల లారీలు గత రాత్రినుండి సమ్మెలో పాల్గొంటున్నాయని పంజాబ్, హర్యానా బాడుగలారీల యజమానుల సంఘ ప్రతినిధి నేటి ఉదయం ఇక్కడ చెప్పారు.

యూనియన్ ఇచ్చిన నిరవధిక సమ్మె పిలుపు, మాటకి మూడుపాళ్ళు పాటించబడుతున్నట్టు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన వార్తలు తెలియజేస్తున్నాయని ఆయన చెప్పారు.

ఇదిలా వుండగా కూరగాయలను, పండ్లను, నిల్వచేయ వీలులేని ఇతర సరకులను రవాణా చేసేందుకు హర్యానా రోడ్‌వేస్ ఆధీనంలోని వ్యానుల్ని, బస్సులను, ప్రైవేటు రవాణా కంపెనీల బస్సులను హర్యానా ప్రభుత్వం ఉపయోగిస్తున్నది. సమ్మె కాలంలో తమ లారీలను త్రిప్పేందుకు ముందుకు వచ్చే లారీ యజమానులకు, తగిన పోలీసు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించుకున్నది. రాష్ట్ర వ్యాపితంగా సరుకులను తీసుకొని వెళ్ళే బస్సుల రక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబడినాయి.

హర్యానా మంత్రి లక్ష్మణ్‌సింగ్ ప్రకటన

లారీ యజమానుల సమ్మెవల్ల ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కల్గకుండా రవాణా కార్యక్రమాలు, హర్యానా రోడ్ వేస్ బస్సుల ద్వారానూ, ప్రయివేటు బస్సుల ద్వారానూ యథావిధిగా సాగుతున్నవని హర్యానా రవాణామంత్రి శ్రీ లక్ష్మణ్ సింగ్ చెప్పారు.

కాయగూరల ధరలుగాని, పండ్ల ధరలుగాని ఏమాత్రం పెరగలేదని ఆయనఅన్నారు.

సరకుల రవాణాపై విధించిన పన్నును ప్రభుత్వం తగ్గించబోదని శ్రీ లక్ష్మణ్‌సింగ్ ప్రకటించారు.

వాహనాలను బాడుగకు ఇవ్వవలసిందిగా సైనికాధికారులను హర్యానా ప్రభుత్వం కోరిందని, అందుకు వారు అంగీకరించారని, ఆయితే ప్రస్తుతానికి సైనిక విభాగానికి చెందిన వాహనాలను ఉపయోగించవలసిన అవసరం ఏమీ కలుగలేదని అవసరమేర్పడితే వాటిని ఉపయోగిస్తామని అన్నారు.

ఇదిఇలా వుండగా, సరుకుల రవాణాపై పన్ను హెచ్చింపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సచివాలయం వద్ద బైఠాయింపు చేసిన అయిదుగురు శాసనసభ్యులు సంయుక్త పత్రికా ప్రకటన చేస్తూ, తమ డిమాండ్ పట్ల హర్యానా ప్రభుత్వం ఆగస్టు 9 లోగా సుముఖతను ప్రదర్శించకపోతే, సచివాలయం ఎదుట 101మంది లారీ యజమానులు నిరవధిక బైఠాయింపు ప్రారంభించగలరని తెల్పారు. అవసరమైతే తాము నిరవధిక నిరాహారదీక్షను కూడా ప్రారంభిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బెల్గాం మునిసిపల్ విద్యాలయంపై శివసేన పతాకం?

మైసూరు శాసనసభలో ప్రతిపక్ష సభ్యుని ఫిర్యాదు

బెంగుళూరు, ఆగస్టు 6

బెల్గాం మునిసిపల్ కార్యాలయం పై శివసేన పతాకం ఎగురుతున్నదని నేడు మైసూరు శాసనసభలో ప్రతిపక్ష సభ్యుడొకరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశారు.

తన వాదనను బలపరచుకొంటూ ఆ సభ్యుడు కన్నడ దినపత్రికలోని వార్తను చదివారు.

ప్రభుత్వంనుండి ఎటువంటి సమాధానం రాలేదు.

సభ తరువాత మైసూర్ శాసనసభ్యుల జీతాల సవరణ బిల్లు చర్చకు వచ్చింది.

కరీంనగర్ మున్సిపాలిటీ ఎన్నికలపై ముఖ్యమంత్రి వద్దకు రాయబారం

హైదరాబాద్ ఆగస్టు 6

రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీ ఎన్నికలతో పాటు అక్టోబరు మాసంలో కరీంనగర్ మున్సిపాలిటీ ఎన్నికలు జరపాలని కోరుతూ [illegible] కమిటీ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణ జోషి, కార్యదర్శి శ్రీ పి. గోపాలకృష్ణ, శ్రీ ముదుగల జనార్దన రావు, అనంత రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తిపత్రాన్ని సమర్పించారు.

మొరార్జీ పశ్చిమ దేశాల పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 6

ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ బ్రిటన్, అమెరికా, కెనడా, జపాన్‌లతో సహా పశ్చిమ దేశాలను సందర్శించనున్నట్లు తెలుస్తున్నది.

ఈ పర్యటన సందర్భంగా ఆయన 20-21 తేదీల్లో టోక్యోలో జరిగే ఆసియా దేశాల ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం రియోడిజనీరోలో సెప్టెంబరు 25-21 తేదీలలో జరిగే అంతర్జాతీయ ద్రవ్యనిధి ప్రపంచబ్యాంకు సమావేశాలకు హాజరౌతారు.

సెప్టెంబరు నాలుగో తేదీన ఆయన వాషింగ్టన్ వెళ్ళవచ్చు. అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో సంప్రదింపులు జరుపగలరని తెలుస్తున్నది.

ఆగస్టు 14 న ఆయన జపాన్ వెళ్తారు. అక్కడ ప్రధాని సాటోతోనూ, ఇతర ప్రభుత్వ నాయకులతోనూ చర్చలు జరుపుతారు. శ్రీ మొరార్జీ తిరిగి ఆగస్టు 22 న ఢిల్లీకి వస్తారు.

రష్యాలో గాలిబ్ శతజయంతి ఉత్సవాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

భారతదేశంలోని ప్రముఖ గేయకారుడు మిర్జాగాలిబ్ శతజయంతి ఫిబ్రవరి 14 న రష్యా దేశంలో విస్తృతంగా జరపనున్నారు. రష్యాలోని ఆసియా ప్రజల సంస్థకు చెందిన ఓరియంటల్ సాహిత్యశాఖ ఈ విషయం పని సాగిస్తోంది.

గాలిబ్ గీతాలను ఇతర రచనలను కృషి చేసే విషయం, వాటికి ప్రజలలో విస్తృత పరచే విషయంపైనా రష్యాలో జరిగిన ఒక సమావేశంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం ఉర్దూ భాషాశాఖ అధిపతి ప్రొఫెసర్ [illegible] పాల్గొన్నారు.

భారత, సోవియట్ రచయిత పండితులు గాలిబ్ రచనలపై కృషిచేయుచు కొన్ని గ్రంథాలను ప్రచురించ సంకల్పించారు.

[illegible] భాషలో గాలిబ్ రచనలను రష్యన్ భాషలోకి ఒక సమగ్రమైన గ్రంథాన్ని కూడా ప్రచురిస్తారు. ఈ విషయంపై గోష్ఠిని కూడా ఏర్పరచ దలచారు.

బలవత్తరమైన ప్రజా ఉద్యమమే భూసమస్యని పరిష్కరించగలదు

గాంధీ శాంతిసంఘం ఏర్పాటుచేసిన గోష్ఠిలో ఆర్థికవేత్త కృష్ణన్ వ్యక్తీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 6

"అహింసా పూర్వకంగా భూమి సమస్యను పరిష్కరించడమెలా?" అన్న విషయమై నేడిక్కడ జరిగిన గోష్ఠిలో పాల్గొన్నవక్తలు శాసన సంబంధమైనచర్యలు భూమి సమస్యను పరిష్కరించలేవని చెప్పారు.

ఈ లక్ష్యాన్ని సాధించేందుకు శాసనాలు ఎలా అనుబంధంగా ఉపకరించాలో అనేక సూచనలు చేశారు.

గాంధీ శాంతి సంఘం ఈ సదస్సును ఏర్పాటు చేసింది. సదస్సు రేపుకూడా జరుగుతుంది.

నేటి సదస్సులోపాల్గొన్న వారిలో శ్రీయుతులు మసాని (స్వతంత్ర), నాథ్ పాయ్ (పి. యస్. పి.) యస్. యం. జోషి, (యస్. యస్. పి.) ప్రముఖ భూదానోద్యమ కార్యకర్త యస్. జగన్నాథన్, ఆర్థికవేత్త కె. ఆర్. కృష్ణన్‌లు ఉన్నారు.

ఈ సదస్సుకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అధ్యక్షత వహించారు. ఆయన తన అభిప్రాయాలను రేపు వ్యక్తం చేస్తారు.

భూసంస్కరణలు మొత్తంమీద విఫలమయ్యాయనీ, ప్రజాతంత్ర శాసనాలద్వారా భూసమస్య పరిష్కరింపబడుతుందనే ఆశ లేదని ఆర్థికవేత్త శ్రీ కె. ఆర్. కృష్ణన్ వ్యక్తీకరించారు. చాలా శక్తివంతమయిన హింసా పద్ధతులు, లేక బలవత్తరమైన ప్రజా [illegible] అహింసా ఉద్యమం మాత్రమే ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనగలదని ఆయన చెప్పారు.

భూమి సమస్య [illegible] సమస్య కాదని శ్రీమసాని భావించారు. భారతదేశంలో [illegible] ప్రధాన కారణం [illegible] అన్నారు.

[illegible] అనేక కారణాల [illegible] సమస్యకు [illegible] అన్నారు. ఇంతకాలం [illegible] ప్రాధాన్యత [illegible]. ఇప్పటికీ కూడా అధికారులు [illegible] వ్యవసాయానికి ఇవ్వవలసిన సరియైన ప్రాముఖ్యతను ఇవ్వటం లేదన్నారు.

'మన వ్యవస్థలో [illegible]' అని [illegible] అన్నారు.

ఆహార సమస్య, భూమి సమస్య [illegible] ప్రతి గ్రామంలోనూ [illegible] కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

శ్రీ [illegible] భూదానోద్యమానికి [illegible] లభించవలసినంత ప్రోత్సాహం లభించలేదని అన్నారు.

[illegible] ఇవ్వవలసిన అవసరాన్ని శ్రీ నాథ్‌పాయ్ వక్కాణించారు. భూమి ఆహారం సమస్యలకు సంబంధించి ఉత్తరం భారతదేశం జపాన్‌నుండి నేర్చుకోవాలన్నారు.

భూదానోద్యమాన్ని జాతీయ ఉద్యమంగా రూపొందించేందుకు జాతీయ ప్రజాతంత్ర శక్తులన్నీ తీవ్రంగా కృషి చేయాలని శ్రీ జగన్నాథన్ చెప్పారు.

జమీందారీలను రద్దుచేయటం ద్వారా దేశంలో భూస్వామ్యవర్గమనే నూతన జమీందారీపద్ధతిని సృష్టించిందనీ, [illegible] అన్నారు. సీలింగ్ చట్టం కూడా విఫలమయిందనీ, బడా భూస్వాములు తమ ఎస్టేట్లను చెక్కుచెదరకుండా వుంచుకున్నారని చెప్పారు.

ముఖ్యమంత్రివర్గ అవినీతి సమస్యపై అసమ్మతివర్గ పర్యటన

15 మంది శాసనసభ్యులు వివిధ జిల్లాలలో పర్యటించనున్నట్లు వార్త

హైదరాబాద్, ఆగస్టు 6

రాష్ట్ర కాంగ్రెసులోని ముఖ్యమంత్రి వర్గం [illegible]తో వ్యవహరిస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నదని విమర్శిస్తున్న అసమ్మతి వర్గానికి చెందిన 15 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు ఆగస్టు మాసంలో వివిధ జిల్లాలలో పర్యటించడానికి నిర్ణయించుకున్నారు.

వీరిలో నలుగురు మాజీ మంత్రులు, ఒక మాజీ కాంగ్రెస్ నాయకుడు వున్నారు. వీరు రాష్ట్ర రాజకీయ ఆర్థిక పరిస్థితిని గూర్చి అధ్యయనం చేస్తారని, భూమిశిస్తు హెచ్చింపు బిల్లుపట్ల, ధాన్య సేకరణ, ఆహార ధాన్య సరఫరా కార్యక్రమాలపట్ల ప్రజల అభిప్రాయాలను సేకరిస్తారని చెప్పబడుతున్నది.

ఈ ప్రతినిధి వర్గం అనంతపూర్, నిజామాబాద్, ఖమ్మం, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటించనున్నట్లు తెలియ వస్తున్నది.

ఈ పర్యటనలో పాల్గొనే సభ్యులు మాజీ మంత్రులు ప్రముఖులు ఎస్. రామచంద్రారెడ్డి, ఎస్. లక్ష్మీనరసయ్య, ఎం. ఆర్. అప్పారావు, పి. రంగారెడ్డి.

ఎరువుల అక్రమ రవాణాపై వెల్లడికి మంత్రి నిరాకరణ

హైదరాబాద్, ఆగస్టు 3

1966, ఆగస్టు 15 వ తేదీ తరువాత వీరాల రైల్వే స్టేషనుకు చేరిన, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ఎరువులను అనుమానాస్పదమైన పరిస్థితులలో స్వాధీనం చేసుకున్నారని, ఆ ఎరువులను రవాణా చేసిన వారిపేర్లను వెల్లడి చేయడం వాంఛనీయం కాదని వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేటి శాసన మండలి సమావేశంలో శ్రీమతి వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆగస్టు 15 కు ముందుగా వీరాల రైల్వే స్టేషనుకు చేరిన ఎరువుల వాగన్లను వ్యవసాయ విస్తరణాధికారి అనుమతితో విడుదల చేశారని మంత్రి తెలిపారు.

ఆగస్టు 15 తరువాత రవాణా అయిన ఎరువులను స్వాధీనం చేసుకున్నారని, ఆ విషయాన్ని విచారణకై పోలీసులకు అప్పగించారని మంత్రి చెప్పారు.

కొంతమంది ఎరువుల రవాణాదార్లు తమ [illegible] విడుదల చేయవలసిందిగా హైకోర్టులో రిట్‌పిటిషన్లు కూడా వేశారని ఆయన అన్నారు.

కూలిరేట్ల పెంపకై బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 6

నిత్యం పెరుగుతున్న ఆహార పదార్థాల ధరల దృష్ట్యా తమ కూలి రేట్లను పెంపుదల చేసుకోవడానికి ఆలోచించే నిమిత్తమై నేటి ఉదయం శ్రీ [illegible] హనుమంతరాయ గ్రంథాలయంలో విజయవాడ బిల్డింగ్ వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి సుమారు 600 మంది కార్మికులు హాజరయ్యారు.

ఈ సమావేశానికి శ్రీ [illegible] (ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి) బిల్డింగ్ వర్కర్సు యూనియన్ నాయకులు శ్రీయుతులు [illegible] వెంకటేశ్వర్లు, విశ్వనాథం, [illegible] నారాయణస్వామి, [illegible] నాయుడులు అధ్యక్షత వహించారు.

రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్న ఆహార పదార్థాల ధరలను గురించి, కూలీరేట్లను గురించి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు, పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజు, ప్రెస్ యూనియన్ నాయకుడు శ్రీ [illegible] వివరించారు. కార్మికులు తమ కోర్కెల సాధనకు సంఘటితమై పోరాడాలని పిలుపునిచ్చారు.

బిల్డింగ్ వర్కర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ [illegible] నరసింహారావు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు రేట్లను పెంచకుండా [illegible] యూనియన్ కార్యవర్గం చేసిన ప్రతిపాదనలను వివరించారు.

ఈ సమావేశంలో కూలిరేట్లను పెంచుకోవాల్సిన ఆవశ్యకతను గురించి యూనియన్ నాయకులు శ్రీ [illegible] యస్. రంగారావు, రాంబాబు, కొండలరావు [illegible] ప్రసంగించారు.

పెంపుదల చేయాల్సిన రేట్లను గురించి సభ్యులు తమ అభిప్రాయాలను యూనియన్ వర్గానికి తెలియజేసి తుది న్యాయం చేయడానికి కార్యవర్గానికి సమావేశం అధికారం యిచ్చింది.

ఆంధ్రలో బియ్యం ఎక్కువున్నాయి?

పత్రికలవారికి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాదు ఆగస్టు 6

ఆంధ్రలో ఎక్కువ బియ్యం పోగుబడుతున్నవన్న అభిప్రాయం సరైనది కాదని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు.

ఎక్కువధర ఇచ్చినట్లయితే ఆంధ్ర నుండి ఎక్కువ బియ్యం లభ్యమౌతాయని నిన్న తిరువనంతపురంలో నంబూద్రిపాద్ ప్రకటించిన విషయాన్ని బ్రహ్మానందరెడ్డి దృష్టికి పత్రికలవారు తీసుకురాగా ఆయన ఆ విధముగా చెప్పారు.

'బియ్యం ఎక్కువున్నాయా?' అని శ్రీ రెడ్డి ప్రశ్నించారు.

బియ్యంలో ఎక్కువభాగం రాష్ట్రేతర ప్రదేశాలకు వెళ్ళిపోయాయి. ఇంకా ఇక్కడ చాలా బియ్యం ఉన్నాయి అన్న భావన సరైనదికాదు. ఒకవేళ వున్నా కొంచెంగానే ఉంటాయి. అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

పి. అండ్ టి. టారిఫ్ సూత్రాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 6

టారిఫ్‌ల విషయంలో అనుసరించ దగ్గ కొన్ని నిర్దిష్ట సూత్రాలను రూపొందించడానికి, రాష్ట్ర టెలిగ్రాఫ్ [illegible] ఒక కమిటీని నియమించింది.

పి. అండ్ టి. ఆర్థిక వనరుల అభివృద్ధికి అవసరమయిన సూచనలుకూడా ఈ కమిటీ చేస్తుంది.

విజయవాడలో నాశిరకం బియ్యం

(1వ పేజీ తరువాయి)

[illegible] పనిచేయుంది. మంచి రకం బియ్యం యివ్వాలని ఆ సమావేశం కోరింది.

ఈ వారంలో కోటాలు మంజూరుచేసిన బియ్యం [illegible] కొంతమంది మిల్లు యజమానులు సకాలం ఇవ్వడానికి నిరాకరించడం, నిర్ణీతధరకన్నా అదనపు ధరాన్ని మిల్లుయజమానులు డిమాండు చేయడం, మరి కొంతమంది మిల్లు యజమానులు తమవద్ద సరుకులేదని చెప్పడం జరుగుతున్నది. ఈ మిల్లులలో ముఖ్యంగా విజయవాడలోని శ్రీ రుక్మిణీ కృష్ణా [illegible] అండ్ ఆయిల్‌మిల్లు యజమానులు ఎక్కువధరకు బియ్యాన్ని యివ్వకుండా మొండి తిరుగుతున్నారు. 30 టిక్కెట్ల బియ్యాన్ని ఈ మిల్లు బియ్యాన్ని సరఫరా చేయవలసి వున్నది. అందువేత తక్షణమే మిల్లులను తనిఖీచేయించి సక్రమంగా బియ్యాన్ని సరఫరా చేయించాలని ఆ సమావేశం తీర్మానించింది.

[illegible] మరొక తీర్మానం చేసింది.

అధిక ధరల నిరోధక సమితిలోని సభ్యులు పట్టణంలోని అన్ని డివిజన్లకు వెళ్లి, [illegible] సేకరించాలని, తిరిగి ఈ నెల 14 వ తేదీ సాయంత్రం సమావేశం కావాలని సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశానికి పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు, పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తమ్మిన పోతరాజు, [illegible] శ్రీ కె. ఏ. ఎస్. [illegible]రావు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ యస్. వెంకటేశ్వరరావు, యస్. యస్. పి. నాయకుడు శ్రీ నారాయణరావు, ప్రెస్ యూనియన్ నాయకులు శ్రీ [illegible], ఏ. ఆంజనేయులు, మాదాలపాటి భాస్కరరావు, సుంకర వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కేరళలోని పారిశ్రామిక విధానం

(1వ పేజీ తరువాయి)

సంఘటన ప్రభుత్వమూ, అధికారంలోని ఏడు పార్టీల సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ విధాన ప్రకటన ముసాయిదా కాపీని [illegible] సమన్వయ కమిటీ సభ్యులవద్ద వున్నాయి. ఏదైనా మార్పు చేయాలని, ఎవరైనా భావించితే, ఆ విషయాన్ని సమన్వయ కమిటీ సమావేశంలో సూచించేవారని.

ఇప్పుడున్న [illegible] అవలంబించవలసిన ఐక్య సంఘటన విధానం. ఒకపార్టీ అభిప్రాయాలను ఏడుపార్టీలపై బలవంతంగా రుద్దటం సాధ్యమయిన పనికాదు.

పారిశ్రామిక విధాన ప్రకటనను పునఃపరిశీలించాలని ఐక్యసంఘటనలోని ఏ ఒక్క పార్టీ సమన్వయ కమిటీని కోరలేదు. అందరికీ అంగీకార యోగ్యమయిన ప్రతిపాదనను ఎవరైనా [illegible] దానిని పరిశీలించడానికి ఎవరికీ అభ్యంతరం లేదు."

"ఈ విధాన ప్రకటన కమ్యూనిస్టుపార్టీచే రూపొందించ బడిందనటం పొరపాటు. ప్రకటనను అన్ని పార్టీలు ఆమోదించిన తర్వాత, ఆ బాధ్యత అందరిమీదా వుంటుంది" అని యస్. యస్. పి. కార్యదర్శి మరూఫ్ అన్నారు.

ఆహార సమస్యపై అచ్యుతమీనన్ వివరణ

ఆహార సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రారంభించే ఏరకమయిన ఆందోళన గురించి అయినా, అధికారంలోని ఏడుపార్టీలు చర్చించి ఒక నిర్ణయానికి రావటం మంచిదని అచ్యుతమీనన్ అన్నారు.

"లేకపోతే వచ్చే ఫలితం గందరగోళం మాత్రమేనని చెప్పారు.

ఒక [illegible] ఆందోళనను నడపకపోతే కొంతమంది రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేయవచ్చు. కొంతమంది కేంద్రంపై ఆందోళన చేయవచ్చు" అని అన్నారు.

ఆహార సమస్య రాష్ట్ర ప్రజలందరి సమస్య గనుక ప్రతిపక్ష పార్టీలయిన, కాంగ్రెస్, కేరళ కాంగ్రెస్ కూడా ఆందోళనలో చేరాలని కోరారు.

ఐక్య సంఘటనలోని పార్టీలన్నీ తమ శక్తియుక్తుల్ని యేకం చేసి, కేంద్రానికి వ్యతిరేకంగా నిర్మాణాత్మక పోరాటం ప్రారంభించకుండా, ఐక్యసంఘటనలోని ఏపార్టీకి ఆపార్టీ విడివిడిగా ఆందోళన ప్రారంభించితే, రాష్ట్ర ప్రభుత్వం బలహీన పడే ప్రమాదం ఉంటుంది. ప్రజల మధ్య కొట్లాటలు జరిగే ప్రమాదం వున్నదని హెచ్చరించారు.

కేరళకు కావలసిన బియ్యాన్ని కేంద్రం సప్లయిచేయకపోతే, కేరళ ప్రజల నుండి కేంద్రానికి వెళ్ళే [illegible] ఒక్కపైసాకూడా వెళ్ళకుండా చేయాల్సి వుందని మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ఇటీవల చేసిన ప్రకటనను పత్రికా విలేకరులు అచ్యుతమీనన్ దృష్టికి తీసుకురాగా, ఏమిచేసినా నిర్మాణాత్మక పద్ధతిలో జరగాలని మాత్రమే తాను చెబుతున్నానని, సమన్వయ కమిటీ నిర్ణయానుసారమే ఆందోళన జరగాలని చెప్పారు.

ఐక్యసంఘటన మంత్రివర్గం వైదొలిగితే ఆహార సమస్య పరిష్కారం అవుతుందని రాష్ట్ర ప్రజలు భావించేటట్లయితే సంయుక్త మంత్రివర్గం రాజీనామా చేయటానికి అంగీకరిస్తుందని మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ సుందరయ్య యిటీవల చేసిన ప్రకటనను ప్రస్తావించింది. సమన్వయ కమిటీ అటువంటి నిర్ణయం ఏమీ చేయలేదని అచ్యుతమీనన్ అన్నారు.

"తమ హక్కుల్ని నిలబెట్టుకోవటానికి ప్రజలకు ఈ ప్రభుత్వం ఒక పెద్ద సాధనం. అందువల్ల మంత్రివర్గాన్ని ఇంకా బలపరిచే దాంతోనే ఆ ప్రయోజనాలుంటాయి" అన్నారు.

శ్రీ మీనన్ యింకా ఇలాఅన్నారు.

ఆహారరంగంలో ఎదురవుతున్న చిక్కులను గురించి రాష్ట్రప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. కేంద్ర ప్రభుత్వానికి [illegible] బ్లాక్ మార్కెటీర్లు, [illegible] వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా ప్రజల్ని రాష్ట్రప్రభుత్వం సమీకరిస్తే [illegible] ఐక్యంగా వుంచి రాష్ట్ర ప్రజల [illegible]. [illegible] ప్రజలే అంతిమంగా గెలుస్తారు.

కాంగ్రెసు సమగ్ర చరిత్ర ప్రథమ సంపుటి ఆవిష్కరణ

శ్రీ మురార్జీచే

న్యూఢిల్లీ ఆగస్టు 6

1942 [illegible] స్వాతంత్ర్యం సాధించడానికి చేసిన త్యాగాలు, దేశానికే [illegible] తీర్చిదిద్దిన విలువలను తెలుసు చేయాలని ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ అన్నారు.

మహాత్మా గాంధీకి సంబంధించి కాంగ్రెస్ [illegible] తెలియజేస్తూ [illegible] శ్రీ [illegible] వ్రాసిన కాంగ్రెస్ సమగ్ర చరిత్ర మొదటి సంపుటిని ఆవిష్కరిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్, మాజీ రాష్ట్రపతి రాధాకృష్ణన్ శుభాకాంక్ష సందేశాలు పంపించారు.

మద్రాసు, ఆగస్టు 6

మద్రాసు విద్యా మంత్రి శ్రీ [illegible] నిన్న ఆవడిలోని [illegible] పాఠశాలను సందర్శించారు.

రేడియో

మంగళవారం – ఆగస్టు 8
శక 1889 ★ శ్రావణ 17

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం. ఉదయం. ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు ధరలు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా: 7.15 వంగల సూర్యకాంతం వీణ: 7.45 సంగీత శిక్షణ – జానపదాలు: 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 వి. బి. కనకమ్మ – గాత్రం; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 వనితావాణి. 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: 2.01 చిత్ర తరంగిణి: 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలితసంగీతం: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం: 6.25 ప్రకటింపబడును; 6.30 [illegible]: 7.00 తె. వా: 7.15 ప్రాం. వలె: 7.30 హై. వలె. 7.45 చిత్ర తరంగిణి: 8.00 ఉత్తరాలకు జవాబులు: 8.15 జీవితం నేర్పిన పాఠాలు – ప్రసంగం: 8.30 న్యూస్ రీల్: 8.40 ప్రాదేశిక సుగం సంగీత్: 8.50 ఈ రోజు పార్లమెంటులో: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీనుండి వలె; 9.30 'నర్తనశాల' – హరికథా కాలక్షేపం: 10.30 ఆం. వా: 10.35 జనగణమన – ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ – (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం–మంగళధ్వని – కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 వాద్యగోష్ఠి: 7.00 తె. వా: 7.15 విజయవాడవలె; 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 విజయవాడ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు – ఉపవాచకము – కర్మములు – 9 వ తరగతికి – అజ్ఞాతవాసము కథానిక: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.00 కార్మికుల కార్యక్రమము: 1.00 వనితావాణి: 1.30 ఆం.వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడవలె; 6.00 ఆం వా: 6.05 ప్రాం.వా: 6.15 ప్రాం.వా. ఉర్దూ (హైద్రాబాద్ – కవనలు మాత్రమే): 6.25 ముఖ్య ప్రకటనలు: 6.30 రేడియో గోష్ఠి: 7.00 తె. వా: 7.15 వెలుగు బాట: 7.30 రేడియో వార్తావాహిని; 7.45 నవభారతం – సామాన్య పౌరుడు – సంఘములో కలిసిపోవడం – ప్రసంగం: 7.55 విరామ సంగీతం: 8.00 మీరు కోరిన పాటలు: 8.30 న్యూస్ రీల్; 8.40 వాద్య గోష్ఠి: 8.50 ఈ రోజు పార్లమెంటులో: 9.00 ఆం. వా: 9.15 ఢిల్లీ నుండి వలె: 9.30 విజయవాడ వలె: 10.30 ఆం. వా: 10.35 హిం. వా: 10.40 జనగణమన – ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)
సా॥ 5.30 నుండి రాత్రి 10.40 వరకు
శనివారములు మాత్రం
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

హైద్రాబాద్ – (బి)

283 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 లాల్‌గిరిజి – తబ్లా: 2.10 ఉ. వా: 2.20 కన్నడ పాటలు; 2.30 స్త్రీల కార్యక్రమం – హిందీ. 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 మరాఠీ శ్రోతలకు; 8.30 ఖయాల్; 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమము: 10.00 జనగణమన – ప్రసార సమాప్తి.

మద్రాసు – (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళగానం: 6.40 ఆం.వా: 6.45 సంగీతామృతం: 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి: 7.30 తిరువత్తియూర్ త్యాగరాజ సంకీర్తనం: 8.00 ఆం. వా: 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.55 ప్రాంతీయ తెలుగు కే: 1.00 ఆంగ్లం: 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

EDUCATIONAL

"Account Test (Andhra Pradesh for: Executive Officers; Subordinate Officers Parts I, II, P. W. D., Head masters; Deputy Inspectors Test & Zilla Parishad Account Test. Postal Tution offered Prospectus Free. Apply to:

Account Test Institute,
Egmore, Madras-8,

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 సెక్షను 81 (2) మరియు 83 ల ననుసరించి తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ నోటిఫికేషను —

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ ఏరియాలో గల వ్యవసాయ భూములపై యింతవరకు అమలులోవున్నటువంటి ఆంధ్రప్రదేశ్ జిల్లా మునిసిపాలిటీల చట్టం 1920 సెక్షను 81 (4) ప్రకారము సంవత్సరవారీ రెవిన్యూ శిస్తుపై మాటికి 10% చొప్పున అర్ధసంవత్సరవారీగా విధింపబడుచున్నటువంటి పన్నును, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 సెక్షను 85, సబ్ సెక్షను 4 మరియు సెక్షను 91 ప్రకారము సంవత్సరవారీ పన్నుగా 1-4-1968 నుండి విధించుటనుగురించి:

ఈ దిగువ షెడ్యూలులో పేర్కొనబడిన రేటు ప్రకారము తాడేపల్లిగూడెం మునిసిపల్ ఏరియాలో గల వ్యవసాయ భూములమీద, తాడేపల్లిగూడెం మునిసిపల్ కౌన్సిలు వారి ది31–7–1967 వ తేదీగల నెం. 187 వ తీర్మానంలో, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 సెక్షన్ 85, సబ్ సెక్షన్ 4, మరియు 91 ల ననుసరించి 1—4—1968 తేదీనుండి షెడ్యూలులో వివరింపబడిన విధముగా సంవత్సరవారీగా వ్యవసాయ భూమి పన్ను విధించుటకు తీర్మానింపబడినదని తెలుపబడమైనది. సదరువిధముగా 1968 వ సం॥ ఏప్రియల్‌నెల 1 వ తేదీ నుండి సంవత్సరపు పన్నును వసూలుచేయుటకు గాని, సదరు ఆస్తి పన్ను, షెడ్యూలులో సూచించిన రేటు ప్రకారం వసూలు చేయుటకు గాని, ఏ విధమైన అభ్యంతరములు ఉన్నయెడల ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీనుండి ఒక నెల రోజుల లోపల అక్షేపణలు కౌన్సిల్ వారికి వ్రాతపూర్వకంగా తెలియజేసుకొనవచ్చునని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

షెడ్యూలు

అస్తి పన్ను తరగతి	ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 సెక్షను 85 సబ్ సెక్షను 4 క్రింద వ్యవసాయభూములపై పన్ను రేటు.
(1)	(2)
అస్తి పన్ను సాధారణ పన్నులకొరకు	ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 1965 సెక్షను 85 సబ్ సెక్షను 4 క్రింద పన్ను భూములపై ప్రభుత్వమువారికి చెల్లింపబడుచున్న రెవిన్యూ శిస్తుపై ఒక రూపాయికి 20 పైసలు చొప్పునను, మరియు సెక్షను 91 ననుసరించి సంవత్సరవారీగా పన్ను విధించబడును.

(సం) పి.హెచ్. సత్యనారాయణసింగ్
సెక్రటరీ.
తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ.
తేది: 2–8–1967

"అతివాద" కమ్యూనిజం: ఒక బాలారిష్టం

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ మహానేత, మహామహోపాధ్యాయుడు, సోవియట్ రాజ్య నిర్మాత రచించిన ఈ మౌలిక గ్రంథం ఆ రోజుల్లో అనేకమంది కమ్యూనిస్టులను పట్టిపీడిస్తున్న అతివాద, దుందుడుకు ధోరణులను అతి నిశితంగా ఖండించింది. మార్క్సిస్టు వ్యూహాన్ని, ఎత్తుగడలను అది విపులంగా చర్చిస్తున్నది. వర్తమాన పరిస్థితుల్లో ప్రత్యేక ప్రాధాన్యం కలిగిన గ్రంథం అది.

పేజీలు 160, వెల: రు 0-60
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

ADMARK

భారత-సోవియట్ సాంస్కృతిక సంఘాధ్వర్యాన ఆగస్టు 15

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ఇస్కస్ శాఖలకు ప్రదేశ్ ఇస్కస్ ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 5

భారతదేశ వలస ఆర్థిక విముక్తికి, స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ ఆవిర్భావానికి ఎంతగానో తోడ్పడిన భారత, సోవియట్ మైత్రిని యింకా ముందుకు గొనిపోయేందుకు వీలుగా భారత సోవియట్ సాంస్కృతిక సంఘ అధ్వర్యాన ఆగస్టు 15 న 20 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపవలసిందిగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ఇస్కస్ శాఖలకు ప్రదేశ్ ఇస్కస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

ఆయన ఇంకా యిలా తెలియజేశారు:

భారత దేశం స్వాతంత్ర్యం సంపాదించుకొన్న తరువాత 20 సంవత్సరాలు గడిచిపోయాయి. ఈ 20 సంవత్సరాలలో భారత సోవియట్ దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక, స్నేహ సంబంధాలు నానాటికి అభివృద్ధి చెందుతూ వచ్చాయి. భారతదేశ ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలు దృఢతరం కావడానికి, ఈ స్నేహసంబంధాలు ఎంతగానో తోడ్పడ్డాయి. భారతదేశం వలస ఆర్థిక విధానమునుండి విముక్తిచెందింది. స్వతంత్ర ఆర్థికవ్యవస్థ నెలకొల్పుకోవడానికి దేశ పారిశ్రామికీకరణకు, సాంకేతిక విజ్ఞానాభివృద్ధికి, సోవియట్ సహకారం ఎంతగానో ఉపయోగపడుతూ వుంది.

సామ్రాజ్యవాదమైన, మన విదేశాంగమైత్రి, శాంతిని పటిష్టంచేసి, ఉద్రిక్తతలను ఉపశమింపజేసి మానవ సామాజిక జీవితంలోనే యుద్ధానికి చోటులేకుండా చెయ్యాలన్న మన సమిష్టి లక్ష్యమే యీ మైత్రికి పునాదిగా వుంది. శాంతిని కాపాడాలి, శాంతిని పటిష్టం చెయ్యాలన్న ఆ సమిష్టి లక్ష్యమే, ఆ ప్రయోజనమే తాష్కెంట్ మహాసభకొవ్వ క్షమైంది. తాష్కెంట్ మహాసభ అంతర్జాతీయ జీవితంలో ఒక ప్రముఖ ఘట్టమైంది.

సంస్కృతి, విజ్ఞాన శాస్త్ర రంగాలలో సైతం, భారత-సోవియట్ సహకారం, సువిస్తృతమై బలపడ్డది పరస్పర అవగాహన పెరిగింది. వివిధ్న రంగాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞాన అనుభవాలను యిచ్చి పుచ్చుకొనడం విద్య, ప్రజారోగ్యం, విజ్ఞాన శాస్త్రం, కళా, క్రీడారంగాలలో ముందంజ వేయడం జరుగుచున్నది.

ఈ స్నేహ సహకారాలను పెంపొందింపచేయు సోవియట్ భారత సాంస్కృతిక సంఘం తరపున సోవియట్‌లో స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడుతూవుంది. భారతదేశంపట్ల, భారత స్వాతంత్ర్యంపట్ల సోవియట్ ప్రజలు తమ సౌహార్దతను వెలిబుచ్చుచున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఇస్కస్ శాఖలన్నీ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపాలనీ, ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సభలు సమావేశాలు జరిపి ఉభయదేశాల మధ్య మైత్రిని మరింత పెంపొందించాలనీ కోరుచున్నాను.

సౌదీ అరేబియా రక్షణ మంత్రి పాక్ సందర్శన

కరాచి, ఆగస్టు 6

సౌదీ అరేబియా రక్షణ మంత్రి సుల్తాన్ బిన్ అబ్దుల్ అజీజ్ నిన్న ఇక్కడకు వచ్చారు.

ఆయన తమ సౌదీ అరేబియా సైన్యాన్ని ఆధునికీకరించేకోసం పాకిస్తాన్ సహాయం గురించి సంప్రతింపులు జరపబోతున్నారు.

పాక్ రక్షణ మంత్రి ఆహ్వానంపైనే ఆయన యిక్కడకు వచ్చారు. ఈ రోజే ఆయన రావల్పిండి వెళ్తున్నారు. అక్కడ పాక్ అధ్యక్షుడ్ని కలుసుకుంటారు.

వదవ తేదీన స్వదేశానికి తిరిగి వెళ్ళేముందు ఆయన నౌషెహరాలోని పెషావర్‌లోని పాక్ వైమానిక కేంద్ర కార్యాలయాన్ని సూడా దర్శిస్తారు.

సింహళ-భారత కాందిశీకులకు పునరావాస సమస్య

దక్షిణ భారత రాష్ట్ర మంత్రుల సమావేశం

మద్రాస్, ఆగస్టు 5

సింహళంనుండి భారతదేశం రానున్న కాందిశీకులకు మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయ సంపాదనపై పన్నును మినహాయించటానికి ముఖ్యమంత్రి అంగీకరించారని కేంద్ర కార్మిక, ఉద్యోగ, పునరావాస శాఖ మంత్రి శ్రీ హాథీ నేడిక్కడ చెప్పారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై, కేరళ పునరావాసశాఖ మంత్రి శ్రీ మదియ మంజూరన్, మైసూర్ ఆర్థికమంత్రి, ఆంధ్ర ప్రభుత్వ అధికారులు, దక్షిణభారత టీ కాఫీ తోటల సంఘం ప్రతినిధులు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను గురించి పత్రికల వారికి తెలియజేస్తూ శ్రీ హాథీ ఈ విషయాన్ని చెప్పారు.

కాందిశీకులలో యువకులకు సాంకేతిక శిక్షణ ఇవ్వబడుతుందనీ, దేశంలోని 350 పారిశ్రామిక శిక్షణా సంస్థలలోను 10 శాతం స్థానాలు వారి కొరకు కేటాయించాల్సిందని రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన అర్థించారు.

మొత్తం 5 లక్షల 25 వేల మంది సింహళ, భారత కాందిశీకులలోను 85 వేల మంది రానున్న పదిహేను నెలలలో భారతదేశం వస్తున్నారు.

వారికి పునరావాసం కల్పించే నిమిత్తం ఈ సమావేశం జరపబడింది.

వస్తున్నవారిలో 90 శాతం టీ, కాఫీ, తోటలనివారు. దేశంలో ఆ పనులు పరిమితం. అందుకనే ఇతర విధాలుగా వారికి ఉద్యోగ సౌకర్యాలు కల్పించేఏర్పాట్లుచేసి, వీలైనంత తొందరలో వారి నిరుద్యోగ సమస్య తొలగించాలి అని శ్రీ హాథీ అన్నారు.

కేంద్ర రాష్ట్రాల సహకారంతో ఈ ఏర్పాట్లు చేయాలని కేంద్ర మంత్రి అన్నారు.

వీరికి కొన్ని రాష్ట్రాలలోనేగాక దేశంలోని ఇతర రాష్ట్రాలలో పునరావాసం ఏర్పాటు చేయరాదా అన్న ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, కాందిశీకులసమస్య జాతీయ సమస్య అని మంత్రి ఒప్పుకొన్నారు.

కాని తూర్పు బెంగాల్ కాందిశీకులు తమ మాతృభూమి బెంగాల్‌లోనే వుంటామని పట్టుబట్టారని, ఆ అనుభవంతో ప్రభుత్వం కాందిశీకులకు వారి మాతృభూములలో పునరావాసం కల్పించ నిశ్చయించిందనీ మంత్రి అన్నారు.

సింహళ, భారత కాందిశీకులలో హెచ్చుమంది తమిళులు.

ఆంధ్ర కేరళ ప్రాంతాలకు చెందిన వారున్నా, వారి సంఖ్య స్వల్పం.

ఈ సమస్యను స్నేహ భావనతో విపులంగా సమావేశంలో చర్చించామని మంత్రి అన్నారు.

స్పీకర్‌లు రాజకీయ పక్షాలతో సంబంధం తెంచుకోవాలి

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

భోపాల్, ఆగస్టు 5

రాష్ట్ర శాసన సభలకు అధ్యక్షతవహించే అధికారుల సమావేశం ఢిల్లీలో అక్టోబరు మొదటి వారంలో జరగబోతుందని లోక్‌సభ స్పీకరు శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఆ సమావేశంలో స్పీకర్లు రాజకీయ పార్టీలతో తమకు గల సంబంధాలను తెంచుకొనే విషయం గురించి చర్చిస్తారు.

"ప్రజలు – పార్లమెంటు" సంబంధాలను గురించి ఇక్కడ ఒక సంస్థవారు ఏర్పరచిన గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఈ విషయం చెప్పారు.

ఎంతోకాలంగా రాజకీయ పక్షంతో సంబంధం ఉన్న ఒక వ్యక్తి వాటిని తెంచుకోవడం కష్టమే అయినా శాసనసభలకు అధ్యక్షత వహించే అధికారులు ఆ విధంగా చేయటం మంచిది అని ఆయన అన్నారు.

స్పీకర్ ఏ పక్షానికి చెందరాదు. అన్ని పక్షాలకు చెందినవాడై యుండాలి. అందుకనే తాను 35 ఏళ్ళనుండి సభ్యుడుగా వున్న కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా ఇచ్చానని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శునకాల ఊపిరి తిత్తుల మార్పిడి

సోవియట్ శస్త్రవైద్యులు సాధించిన విజయం

మాస్కో, ఆగస్టు 5

సోవియట్ శస్త్ర వైద్యులు కుక్కల పూర్తి ఊపిరితిత్తులను తీసివేసి, ఒకదాని పూర్తి ఊపిరితిత్తులను మరో దానికి అమర్చి పని చేయించడంలో కృతకృత్యులయ్యారు.

వీరు రోగిష్టి కుక్కలపై శరీరావయవాల మార్పిడి వంటి అనేక ప్రయోగాలను జయప్రదంగా నిర్వహించారు.

వీరు యిటీవల ఒక కుక్కకు రెండు తలలను కూడా కల్పించారు.

ఇప్పుడు ఊపిరితిత్తులనుకూడా మార్పిడిచేశారు. ఈ అనుభవం భవిష్యత్తులో మానవుని ప్రాణాలు కాపాడే ప్రయోగాలు చేసేందుకు ఎంతో తోడ్పడగలదని అభిప్రాయపడుతున్నారు.

పార్వతీపురం హైస్కూలు అధ్వాన్న స్థితి

ముఖ్యమంత్రి వద్దకు రాయబారానికి విద్యార్థి ఫెడరేషన్ నిర్ణయం

పార్వతీపురం, ఆగస్టు 5

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం హైస్కూలు పరిస్థితి నానాటికి అధ్వాన్నంగాతయారైంది దీనిపై విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ముఖ్యమంత్రివద్దకు రాయబారం వెళ్ళడానికి సన్నాహాలుచేస్తున్నది.

పార్వతీపురంపట్టణం జిల్లాలోగల మున్సిపల్ కేంద్రాలలో ముఖ్యమైనది. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 950 కి పైగా విద్యార్థులు ఉన్నారు. గత అయిదు సంవత్సరాల కాలంలో యీ సెంటరు ఎటువంటి ప్రాముఖ్యత సంపాదించక పోగా పరిస్థితులు నానాటికి అధ్వాన్నంగా తయారవుతున్నాయి.

నూతన సంవత్సర ప్రారంభంనుండి డ్రాయింగ్ మాష్టరులేరు. ఫిజికల్ సైన్సు టీచరుగా ట్రైనింగ్ అయినవారిని 4వ, 5వ. ఫారములకు నియమించి ట్రైనింగ్‌కానివారిని 6వ 7వ ఫారంలకువేశారు. లేబరేటరీఫీజులు తీసుకుంటున్నప్పటికి లేబరేటరీ బోధన పరికరాలు లేవు. క్రాఫ్టు పరిస్థితి హీనంగాఉంది. 67 వ సంవత్సరం పుస్తకాలు స్టోర్సులో ప్రభుత్వ నియమిత రేట్లకు అమ్మవలసి ఉంది. అందుకు విరుద్ధంగా విజయా బుక్‌స్టాల్‌లో ఆ పుస్తకాలు కాపీ 1 కి 20 నుండి 50 పైసలు ధరలు పెంచి అమ్ముతున్నారు.

గత మూడుసంవత్సరాలనుండి చందాలు యథాతథంగా వసూలు చేసినా స్కూలు వార్షికోత్సవాలు మాత్రం లేవు. ప్లానుబోర్డుల నిమిత్తం, సున్న ముక్కల నిమిత్తం చందాలు విద్యార్థులు చెల్లిస్తున్నారు. అనేక రకాల ప్రభుత్వ చందాలు నిధులు పేద విద్యార్థులదగ్గర వసూళ్ళు చేస్తున్నారు.

కొద్దిమంది ఉపాధ్యాయులు తప్ప మిగతా ఉపాధ్యాయులంతా ప్రవేట్లు చదవని దే పరీక్ష ప్యాసుకారని నిర్బంధంగా నెలకు విద్యార్థి 1కి పది రూపాయలనుంచి పదిహేను రూపాయలఫీజుతో ప్రయివేట్లు చెబుతున్నారు.

పరీక్షకాలంలో వందలాది రూపాయలు ఖర్చుచేస్తేగాని సర్టిఫికేట్లు రావడంలేదు. పెద్ద మొత్తాలు హెడ్మాష్టరు బాపతు అని విద్యార్థుల తలిదండ్రులు చెప్పుతున్నారు. లైబ్రరీఫీజులు చెల్లించేది విద్యార్థులున్నూ: పేపర్లు పుస్తకాలు ఉపాధ్యాయుల నిమిత్తం ఉపయోగపడుతున్నాయి.

దక్షిమిలా నెలరోజులనుండి పడుతున్న అధికవర్షాలవలన స్కూలు గదులన్నీ కురుస్తున్నాయి. విద్యార్థులకు కుర్చీలేదు. నియమిత వేళలకు కొందరు ఉపాధ్యాయులు స్కూలుకు రావడం. వెళ్ళటం జరగదు మరికొందరు స్కూలు పూర్తి కాకుండానే, దేశ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి యిక్కడే ఉన్నారు. ఒక్కొక్కరు నాసురాజకీయ అయినా శంఖు పెట్టి హైద్రాబాదు స్థాయిలో కూడా స్థానిక పెద్దలచే పనిచేయించి ఉండిపోతున్నారు.

పై పరిస్థితులను తట్టుకోనలేక విద్యార్థులు ఆర్. సి. ఎమ్. మేనేజిమెంటు స్కూల్సుకు, పరిసర ప్రాంతాల హైస్కూళ్ళకు తరలిపోతున్నారు.

పై పరిస్థితులపై స్కూలు విద్యార్థి నాయకులు శ్రీ సంపిగాం లక్ష్మణరావు, విద్యార్థి సంఘం ప్రెసిడెంటు ప్రేమానంద్ పాడి 19-7-67 తేదీన హెడ్మాష్టర్‌తో రిపోర్టుచేస్తూ విద్యాస్థాయి గురించి శ్రద్ధ తీసుకోవాలని స్కూలు కట్టుబాట్లు సరిచేయాలని వివరించారు.

దానిపై సరియైన చర్య తీసుకొనుటకు బదులు, విద్యార్థుల గోడలపై వ్రాయకుండా చూడండని హెడ్మాష్టర్ సూచించారు.

ఈ పరిస్థితులలో స్థానిక పరిషత్ హైస్కూలు నానాటికి దిగజారిపోతున్నది.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ నిర్ణయానుసారం విద్యార్థులు యీ క్రింది అంశములతో కోర్కెల పత్రంపై సంతకాలు సేకరించి రాష్ట్ర ముఖ్యమంత్రివద్దకు రాయబారం వెళ్ళనున్నారు.

1. స్పెషల్ ఫీజులు రద్దు చేయాలి.
2. కళాశాలల్లోని ట్యూషను ఫీజులు తగ్గించాలి.
3. పాఠశాలల భవన నిర్మాణం కమిటీల ద్వారా గాక, ప్రభుత్వమే నేరుగా పూర్తి చేయాలి.
4. విద్యాసంవత్సర ప్రారంభంలోనే అన్ని పాఠశాలలలోను ఉపాధ్యాయులను నియమించి, సకాలంలో పాఠ్యపుస్తకాలు అందచేయాలి.
5. విద్యార్థి అవసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టాలి.
6. ఎస్.ఎస్.యల్.సి. వరకూ ఉచిత విద్యాసౌకర్యం కలిగించాలి.
7. పొమ్మపుపేరిట జరుగుతున్న రిట్రెంచిమెంటు రద్దుచేయాలి.
8. సీట్లకొరత తీర్చాలి.

16 మంది నిజో విద్రోహుల నిర్బంధం

షిల్లాంగ్, ఆగస్టు 6

షిల్లాంగ్, నాగా హిల్స్‌లో మిజో విద్రోహులతో సంబంధమున్న 16 మంది మిజోలను పోలీసులు నిర్బంధించారు. నిర్బంధితులలో ఒక స్త్రీ కూడా ఉన్నది. వారి నుండి ఒక తుపాకీ, 9 రౌండ్ల గుండ్లను స్వాధీనం చేసుకున్నారు.

మిజో విద్రోహకారులకు లీడర్‌గా తనని ప్రకటించుకున్న ఒక వ్యక్తిని ఆగస్టు 3 రాత్రి కచార్‌జిల్లా సిలార్‌వద్ద పోలీసులు బంధించారని ఇక్కడి నిచ్చిన ఒక అధికార ప్రకటనద్వారా తెలుస్తోంది.

'ఆహార ధాన్య సేకరణను ప్రభుత్వం చేపట్టాలి'

విశాఖలో జరిగిన గోష్ఠిలో డాక్టర్ లాజరస్ ప్రసంగం

విశాఖపట్నం, ఆగస్టు 3

మధ్యవర్తులతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం నేరుగా ధాన్యం, గోధుమలు, జొన్నలను సేకరించి వాటిని న్యాయమైన రేటుకు పంపిణీ చేయాలని జూలై 29 న స్థానిక పౌరసమాచార గోష్ఠి నిర్వాహకులు ఏర్పాటుచేసిన చర్చలో డాక్టర్ హెచ్. ఎం. లాజరస్ ప్రసంగిస్తూ చెప్పారు. మిల్లరు ఎక్కువ లాభాలు కావాలని కోరుకొంటున్నందువల్లనే ధాన్యంధర పెరిగిపోతోందని చెప్పారు.

వర్తకులు, అధికలాభాపేక్షాపరులు మొదలైన వారు ఆయినప్పుడు అజమాయిషీ లేకపోతే ఉత్పత్తి ఎంత జరిగినా వృథాఅవుతుందనీ వర్తకులు కొద్దినాటి లాభాలు మాత్రమే తీసుకోవాలనీ గోష్ఠికి అధ్యక్షత వహించిన పౌర సమాచార గోష్ఠి అధ్యక్షులు శ్రీ దామెర్ల వెంకటరావు విజ్ఞప్తిచేశారు.

అన్ని వర్తమానదేశాల్లోను ధరలు గణనీయంగా పెరుగుతూ ఉన్నవి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలు కష్టించి ఉత్పత్తి చేస్తే ధరలు అదుపులోకి వస్తాయనీ సమాచార శాఖ డైరెక్టొరేట్ ప్రాంతీయ అధికారి శ్రీ కె. రామగోపాలరావు గోష్ఠిని ప్రారంభిస్తూ చెప్పారు. సహకార సంస్థలను సూపర్ బజార్లను నెలకొల్పడం సమస్య పరిష్కారానికి సహాయ పడుతుందని అన్నారు. నాటి పునర్నిర్మాణ కార్యక్రమాల్లో మిగులు పొదుపు, సామాన్యుని జీవన ప్రమాణం పెంపుదలకు సహాయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

దేశంలోని ధరల వ్యవస్థ విఫలమైందని రూపాయి మారకం విలువ తగ్గింపుద్వారా ప్రభుత్వం అంగీకరించిందని, అడ్వొకేటు శ్రీ పాండురంగ నరసింగరావు చెప్పారు. కొంత ప్రత్యేక తలకెత్తాలనే కాంక్షతో ప్రభుత్వం ప్రణాళికలను తలపెట్టిందేకాని, ఫలితం శూన్యమని ఆహారధాన్యాల ఉత్పత్తి ప్రణాళికా వేత్తలు విడిచిపెట్టారనీ చెప్పారు. అత్యవసర వస్తువుల ధరలు స్థిరంగా వుండ దానికి దొంగ నిల్వలను, అధిక లాభాపేక్షను అరికట్టడానికి హామీగా ఆర్డినెన్సు జారీచెయ్యాలని ఆయన కోరారు.

ధరలు పెరగడానికి కారణాలు ఏమిటో రాజకీయ పార్టీలు ప్రజలకు తెలియ జెప్పడానికి బాధ్యత వహించాలనీ, వినిమయదారుల సహకార సంఘాలను నెలకొల్పాలనీ, ధరల పెరుగుదలను విరోధించడానికి వెన్నాటు ఏర్పాటు చెయ్యాలనీ మాజీ ఆంధ్రమంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు చెప్పారు. బ్లాక్ మార్కెట్టుదారులపై శాంతి భద్రతల చట్టాన్ని నిష్పాక్షికంగా అమలు జరపాలని తెలియ చేశారు.

ప్రభుత్వం పెట్టుబడిదార్లకు తోడుపాటు ప్రదర్శిస్తోందనీ, మనదేశంలో ఆహార పరిస్థితి పై అమెరికా ప్రభుత్వం ఆజమాయిషీ చేస్తోందనీ, ట్రేడ్ యూనియనిస్టు శ్రీ వెంకటప్పయ్య అన్నారు. చిన్న మధ్యరకం యిరిగేషన్ ప్రాజెక్టులను ప్రణాళికా వేత్తలు నిర్లక్ష్యం చేసినందువల్ల దేశంలో ఉత్పత్తి పెరగలేదని అన్నారు.

సమాచార శాఖాధికారి శ్రీ ఎమ్. వెంకటేశ్వర్లు వందన సమర్పణచేశారు.

కేంద్రానికి పంజాబ్ ముఖ్యమంత్రిసూచన

స్వపక్షంనుండి వైదొలగుతున్న శాసన సభ్యుల విషయమై

లూధియానా, ఆగస్టు 6

కొంతమంది శాసన సభ్యులు స్వపక్షం నుంచి వైదొలగి పరపక్షంలో చేరుతున్న 'ఆచారాన్ని' ముగించేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్ నిన్న చెప్పారు. అలా వెళ్ళేటువంటి సభ్యులు తమ స్థానాలకు రాజీనామా ఇచ్చేటట్లు చేయాలన్నారు.

ఈ పద్ధతి కొనసాగటాన్ని అనుమతిస్తే అది దేశంలో ప్రజాస్వామ్యమే అంతరించే నష్టం ధావించవచ్చునన్నారు.

పంజాబ్‌లో గోగత కాంగ్రెస్ ప్రభుత్వం 23 మంది ప్రతిపక్ష సభ్యుల్ని తమ పక్షంలో చేరడానికి అనుమతించినపుడే ఈ అవాంఛనీయ ఆచారాన్ని గురించి తను కాంగ్రెసును హెచ్చరించానని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ చర్య కాంగ్రెస్‌కే తిప్పికొడుతుందని ఆనాడే తాను చెప్పానన్నారు.

ప్రెస్‌గిల్డు వారు ఏర్పాటు చేసిన విందులో శ్రీ గుర్నాంసింగ్ ప్రసంగిస్తూ, మనం ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే, మనం ప్రజాతంత్ర సమాజంగానే వ్యవహరించాలి. మనం స్వార్థపూరితంగా ప్రవర్తించరాదు అని చెప్పారు.

పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్ ప్రజల ఇక్కట్లు

శ్రీనగర్, ఆగస్టు 6

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలో ప్రజలు ఆకలితో మల మల మాడుతున్నారని కాశ్మీర్ ఆటవీ శాఖమంత్రి శ్రీ గులాం రసూల్‌కార్ తెలియజేశారు.

ఆయన బంగస్‌లోయను దర్శనీయ యాత్రా స్థలంగా ఏర్పాటు చేసే విషయమై అక్కడకు వెళ్ళివచ్చారు.

యుద్ధ విరమణ రేఖకు దగ్గరలో ఉన్న ఆ ప్రదేశం రమణీయ స్థలం.

పాకిస్తాన్ అధికారులు అక్కడి ప్రజలను ఉద్దేశపూర్వకంగా బాధిస్తున్నారని వారికిఆహార పదార్థాలను సరఫరా కావివ్వటంలేదని మంత్రి అన్నారు.

అసమగ్రంగా భారతదేశ చిత్రపటాన్ని ముద్రించిన పుస్తకాల స్వాధీనం

జయపూర్, ఆగస్టు 5

భారతదేశ చిత్రపటంలో కొన్ని ప్రాంతాలు లేకుండా ముద్రించిన ఒక ఆరవతరగతి హిందీ పాఠ్యపుస్తక ప్రతులను రాజస్థాన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఆ చిత్రపటంలో కొన్ని భారత భూభాగాలు చూపలేదు.

ఈ విషయాన్ని ఒక అధికార ప్రకటనలో పత్రికలకు తెలియజేశారు.



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ [illegible] అండ్ పబ్లిషర్ [illegible] ప్రధాన సంపాదకుడు [illegible] విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-4.